## విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:48 | volume: 1, Issue:48 | ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


# మెట్రో రైలు నడపలేం



- భారీ నష్టాల వల్ల హైదరాబాద్ మెట్రో నిర్వహణ కష్టమన్న ఎల్ అండ్ టీ...
- తమ వల్ల కాదంటూ చేతులెత్తేసిన నిర్మాణ సంస్థ...
- నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే యోచన...
- కేంద్ర గృహనిర్మాణ శాఖ కార్యదర్శికి లేఖ రాసిన అధికారులు...

భాగ్యనగరానికి మణిహారంగా నిలిచిన హైదరాబాద్ మెట్రో రైలు నిర్వహణపై ఎల్ అండ్ టీ సంస్థ సంచలన వ్యాఖ్యలు చేసింది. వరుస నష్టాల కారణంగా మెట్రోను ఇకపై నడపడం తమ వల్ల కాదని, నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలని యోచిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు తమ ఆర్థిక ఇబ్బందులను వివరిస్తూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ కార్యదర్శి జైదీప్‌కు ఎల్ అండ్ టీ ఉన్నతాధికారులు లేఖ రాశారు. గత కొంతకాలంగా మెట్రో రైలుకు ఆశించిన స్థాయిలో ఆదాయం రావడం లేదని, దీనికి తోడు పేరుకుపోయిన బకాయిలతో సంస్థ తీవ్ర ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుందని లేఖలో పేర్కొన్నారు. టికెట్ల ద్వారా వచ్చే ఆదాయం నిర్వహణ ఖర్చులకు కూడా సరిపోవడం లేదని, ఈ పరిస్థితుల్లో మెట్రోను నడపడం తమకు భారంగా మారిందని ఎల్ అండ్ టీ అధికారులు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే, మెట్రో నిర్వహణను పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు వారు తెలిపారు. ఒకవేళ మెట్రో నిర్వహణ కోసం స్పెషల్ పర్పస్ వెహికిల్‌ను ఏర్పాటు చేసి అప్పగించాలని సూచించినా సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఆర్థికంగా భారంగా పరిణమించిన మెట్రో రైలు నిర్వహణ తమ వల్ల కాదంటూ చేతులెత్తేసింది.

## ‘దేశవ్యాప్తంగా బాణసంచాపై నిషేధం’..
# పండగల వేళ సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ: దేశంలో ఇప్పుడు పండగ సీజన్ మొదలు కానుంది. దసరా, దీపావళి వంటి దేశవ్యాప్త పండగలకు రంగం సిద్ధమైంది. అయితే ఏటా చలికాలంలో దేశవ్యాప్తంగా పలు నగరాలు కాలుష్య కోరల్లో చిక్కుకుపోయి.. తీవ్ర అవస్థలు పడుతూ ఉంటాయి. గత కొన్నేళ్లల్లో ఈ కాలుష్యం సమస్య విపరీతంగా పెరిగిపోయి.. అనేక శ్వాసకోశ వ్యాధులకు కారణం అవుతోంది. వృద్ధులు, చిన్న పిల్లలు శీతాకాలం వచ్చిందంటే చాలు.. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక దేశ రాజధాని ఢిల్లీలో అయితే పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారవుతోంది. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ఢిల్లీ మొదటివరుసలో ఉండటం తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అదే సమయంలో ఢిల్లీతోపాటు భారత్‌లోని మరిన్ని నగరాలు కూడా ఈ పొల్యూషన్ లిస్ట్‌లో ఉండటం చర్చనీయాంశంగా మారుతోంది. ఈ నేపథ్యంలోనే శీతాకాలం వచ్చిందంటే చాలు ఢిల్లీ సహా దేశంలోని కాలుష్యం ఎక్కువగా ఉండే నగరాల్లో భారీగా ఆంక్షలు విధిస్తారు. ఇక మరీ ముఖ్యంగా బాణసంచా కాల్చడంపై నిషేధం విధిస్తారు. బాణసంచాపై కేవలం ఢిల్లీలో మాత్రమే నిషేధం విధిస్తే సరిపోతుందా.. అని ప్రశ్నించింది. ఢిల్లీలో అమలు చేసినట్లు దేశవ్యాప్తంగా బాణసంచాపై ఎందుకు నిషేధం విధించకూడదు అంటూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌తో పాటు దేశంలోని ఇతర నగరాల్లోనూ తీవ్ర వాయు కాలుష్యం ఉన్నప్పుడు కేవలం కొన్ని ప్రాంతాల్లోనే బాణసంచాపై నిషేధం ఎందుకు విధించాలని ఈ సందర్భంగా శుక్రవారం సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశంలో పండుగ సీజన్‌కు ముందు ఈ బాణసంచా అంశంపై అత్యున్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. ఎన్‌సీఆర్‌లో నివసించే ప్రజలకు స్వచ్ఛమైన గాలి పీల్చే హక్కు ఉన్నప్పుడు.. దేశంలోని ఇతర నగరాల్లోని ప్రజలకు ఎందుకు ఉండదని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. బాణసంచాపై ఏదైనా విధానం ఉంటే అది దేశవ్యాప్తంగా ఉండాలని.. కేవలం ఢిల్లీ కోసం మాత్రమే ఉండకూడదని వ్యాఖ్యానించారు. గతేడాది తాను అమృత్‌సర్‌లో ఉన్నప్పుడు అక్కడ.. ఢిల్లీ కంటే ఎక్కువగా కాలుష్యం ఉందని.. కాబట్టి బాణసంచాపై ఏదైనా నిషేధం విధించాలని ప్రభుత్వం భావిస్తే.. అది దేశవ్యాప్తంగా ఉండాలని సీజేఐ పేర్కొన్నారు.

# రెచ్చగొట్టే వారిపై
## చట్టపరంగానే చర్యలు



రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లాలని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు. సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు.

# నీటిగుంతలో పడి నలుగురు మృతి

కొమురం భీం: వాంకిడి మండలం డాబా గ్రామంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. గ్రామంలోని నీటిగుంతలో పడి ఓ మహిళ, ముగ్గురు చిన్నారులు మృతిచెందారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతిచెందిన వారిని మోర్లే బుజ్జి బాయి (35), మోర్లే గన్ను(12), వాడే మహేశ్వరి(9), అదే శశికళ(9)గా గుర్తించారు. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను స్వాధీనం చేసుకుని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. మోర్లే బుజ్జి బాయి అనే మహిళ పొలం వద్ద పనిచేస్తున్న సమయంలో ఆమె కుమారుడు గన్నుతోపాటు మహేశ్వరి, శశికళ అనే మరో ఇద్దరు బాలికలు నీటి కోసం ఓ కుంట వద్దకు వెళ్లారు. అనంతరం వారంతా మంచినీళ్ల కోసం కుంటలోకి దిగారు. అయితే లోతు ఎక్కువగా ఉండటంతో చిన్నారులు నీటిలో మునిగిపోయారు. అది గమనించిన సదరు మహిళ.. చిన్నారులను రక్షించేందుకు నీటిగుంతలోకి దిగింది. గుంతలో నీరు, బురద ఎక్కువగా ఉండటంతో ఆమెతో సహా పిల్లలంతా ఇరుక్కుపోయారు. చివరికి ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# యూరియా దొరకడం లేదని
# పురుగుల మందు తాగిన రైతు



- పంట నష్టపోతున్నామనే మనస్తాపంతో ఓ రైతు ఆత్మహత్యకు యత్నం...

యూరియా బస్తాలు దొరక్క, పంట నష్టపోతున్నామనే మనస్తాపంతో ఓ రైతు ఆత్మహత్యకు యత్నించారు. తన పొలంలోనే పురుగుల మందు తాగాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించడంతో పెను ప్రమాదం తప్పింది. మహబూబాబాద్ జిల్లా పరిధిలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే.. కొత్తగూడ మండలం బుర్కగుంపునకు చెందిన మల్యాల నరసయ్య తనకు ఉన్న కొంత భూమిలో వ్యవసాయం చేస్తున్నాడు. అయితే యూరియా బస్తాల కోసం గత నెల రోజులుగా చెప్పులరిగేలా తిరుగుతున్నాడు. కానీ ఒక్క బస్తా కూడా యూరియా దొరకడం లేదు. దీంతో కళ్ల ముందే పంట ఆగమవుతుంటే నరసయ్య తట్టుకోలేకపోయాడు. తీవ్ర మనస్తాపంతో శనివారం నాడు తన పొలంలోనే పురుగులమందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. ఇది గమనించిన స్థానికులు.. నరసయ్యనను వెంటనే కొత్తగూడ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సంపేటలోని మెడికల్ కాలేజీకి తరలించారు. రైతు ఆత్మహత్యకు యత్నించాడనే సమాచారం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంటనే అధికారులకు కాల్ చేసి మాట్లాడారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రైతు నరసయ్యకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై పెద్ది సుదర్శన్ రెడ్డి మండిపడ్డారు. యూరియా కొరతతో రైతులు తీవ్రమానసిక వేదనకు గురవుతున్నా స్థానిక ఎమ్మెల్యేలుగానీ.. మంత్రులు గానీ, ప్రభుత్వం గానీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమని అన్నారు. అసమర్థ ప్రభుత్వం వల్లే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని వాపోయారు. యూరియా దొరక్క పంట నష్టపోయిన రైతులు ఎవరూ అధైర్యపడొద్దని.. పంటల కంటే ప్రాణాలు ముఖ్యమని చెప్పారు. రైతులందరూ ధైర్యంగా ఉండాలని సూచించారు.

# ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు

- ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు సమావేశం...

గంజాయి, డ్రగ్స్, నాటుసారా, నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ వినియోగంపై ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్‌లు ఉక్కుపాదం మోపాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సూచించారు. ప్రజల ప్రాణాల రక్షించే బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. ఎక్సైజ్ శాఖ భవన్‌లో అధికారులతో జూపల్లి కృష్ణారావు శనివారం నాడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. ఎస్టీఎఫ్ టీమ్‌లు, మంచిగా పని చేసేవారికి అవసరమైతే ఆయుధాలను కూడా ఇవ్వడానికి ప్రభుత్వం సుముఖంగా ఉందని వెల్లడించారు. ఈ మేరకు మంచిగా పని చేసే వారిని గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలని మంత్రి అదేశించారు. నల్ల బెల్లం తయారీ, అమ్మకాలు, వినియోగంపై పూర్తి స్థాయిలో అధ్యాయనం చేయాలని జూపల్లి కృష్ణారావు సూచించారు. ఎక్సైజ్‌శాఖ పట్టుకున్న నల్ల బెల్లాన్ని రైతులకు సేంద్రియ ఎరువుల తయారీకి ఇవ్వడానికి అవసరమైన మార్గ దర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్‌ను పట్టుకున్నప్పుడు వాటిని పగులగొట్టకుండా, వినియోగించుకోవడానికి ఉన్న అవకాశాలను పరిశీలించాలని సూచించారు. వాటిని జాతీయ ఉత్పత్తిగా గుర్తించి అమ్మకాలు చేపట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయితోపాటు సింథటిక్ డ్రగ్స్ తయారీ, అమ్మకాలు, రవాణా, వినియోగంపై పూర్తి స్థాయిలో దృష్టి సారించాలని మంత్రి జూపల్లి సూచించారు. నాచారం, చర్లపల్లి లాంటి ఇన్‌లీగల్ పరిశ్రమలను తనిఖీలు చేపట్టడానికి అవసరమైన కార్యచరణ తయారు చేసుకోవాలని సూచించారు. ఒకే లైసెన్స్‌పై ఒకటి కంటే ఎక్కువ బార్లు నడుపుతున్నారని పలువురుపై ఆరోపణలను వస్తున్నాయని.. వాటిపై చర్యలు తీసుకోవాలన్నారు. ఫామ్ హౌస్‌లపై ప్రత్యేక నిఘా పెట్టాలని, బ్రాండీ షాపుల సిట్టింగ్ రైమ్‌లపై నిబంధనలు పాటించాలా చర్యలు చేపట్టాలన్నారు. ఖాళీగా ఉన్న రైస్ మిల్లులను, ఇతర ప్రాంతాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అన్నారు.

# నిందితులను పట్టించిన రీల్స్..!

- కూకట్‌పల్లి రేణు అగర్వాల్ మర్డర్ కేసులో సంచలనం...

కూకట్‌పల్లి రేణు మర్డర్ కేసు దర్యాప్తులో సంచలనాలు వెలుగు చూశాయి. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే హౌస్ కీపర్స్.. గంజాయి ఎంజాయ్‌మెంట్ యాంగిల్ డేంజర్ బెల్ మోగిస్తోంది. హర్ష, రోషన్ ఇద్దరూ జార?ండ్‌లోని రాంచీకి చెందినవాళ్లు. ఉపాధి కోసం కోల్‌కతాకు చెందిన ఓ ఏజెన్సీని సంప్రదించారు. ఈ క్రమంలోనే ఒకరు రేణు అగర్వాల్ ఇంట్లో.. మరొకరు వాళ్ల బంధువుల ఇంట్లో పని మనుషులుగా సెటిల్ అయ్యారు. మార్వాడి కుటుంబం కదా.. బంగారం పెద్ద మొత్తంలో ఉంటుందని భావించి.. దాన్నంతా కొట్టేయాలని స్కెచ్ వేశారు. వారం పది రోజులుగా రెక్కీ నిర్వహించారు. ఇంట్లోకి ఎవరు వస్తున్నారు..? ఎప్పుడు వెళ్లిపోతున్నారు..? ఏ టైమ్‌లో ఒంటరిగా ఉంటున్నారు..? ఇలా ప్రతీది గమనించి అదను చూసి రేణు అగర్వాల్‌ను హత్య చేశారు. చేతికందిన క్యాష్ సహా 7 తులాల నగలతో ఉడాయించారు.


మిగితా 6లో...


## భారత్‌పై సుంకాలు విధించడం
# సాధారణ విషయం కాదు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ భారత్‌పై కీలక వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి భారత్ చమురు దిగుమతి సాధారణ విషయం కాదని ఆయన విమర్శించారు. ఈ చర్య కారణంగానే న్యూఢిల్లీపై 50 శాతం సుంకాలు విధించాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. ఇది సాధారణ నిర్ణయం కాదని, అంతర్జాతీయంగా ప్రభావం చూపే అంశమని తెలిపారు.ఓ ప్రముఖ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, రష్యా చమురుకు భారత్ ప్రధాన వినియోగదారుగా మారిందని చెప్పారు.


మిగితా 7లో...

## భీమేశ్వరాలయనికి వచ్చే భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి

**వేములవాడ సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)** ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన ఏర్పాట్లు చేయాలి:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఐపీఎస్రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధమైన భీమేశ్వరాలయనికివచ్చేభక్తులకుఇబ్బందులుతలెత్తకుండాతీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులతో కలిసి



క్షేత్రస్థాయిలో పరిశీలించి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ .ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...వివిధ ప్రాంతాల నుండి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా చర్యలు పటిష్టం చేయాలని,వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా తగినఏర్పాట్లుచేయాలన్నారు.అనంతరం ఆలయ ప్రాంగణంలో క్యూ లైన్స్, విఐపి దర్శనం, కోడె మొక్కుల దర్శనం,వీఐపీ రోడ్డు, పార్కింగ్ స్థలాలు, భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి భక్తుల రాకపోకలు సాఫీగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఎస్పీ వెంట పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్,ట్రాఫిక్ ఆర్.ఎస్.ఐ రాజు , ఈఈ రాజేష్, డీఈ మైపాల్ రెడ్డి, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఏఈ నాగరాజ్, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ పోలీస్ పహారాలో యూరియా టోకెన్లు...



**-యూరియా టోకెన్ల కోసం వరుగులు తీసిన మహిళా రైతులు...**

**-యూరియా కోసం కన్నీరు మున్నీరైన మహిళ రైతులు...**

**చేగుంట సెప్టెంబర్ 13( మన వార్తా ప్రతినిధి)** నాలుగు రోజులుగా రాత్రింబవలు యూరియా కోసం పడి గాపులు కాస్తున్నామని ఆరోగ్యం బాగా లేకున్నా వరుసలో నిలబడి యూరియా కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని మహిళా రైతులు కన్నీరు మున్నీరు అయ్యారు, చేగుంట మండల కేంద్రానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు పెద్ద ఎత్తున మండల కేంద్రంలోని రైతు వేదిక వద్దకు తరలివచ్చారు, వేలాది మంది రైతులు టోకెన్ల కోసం తరలిరావడంతో ప్రత్యేక పోలీస్ బలగాల పహారాలో రైతులకు యూరియా టోకెన్లను అందజేశారు, మహిళా రైతుల సైతం పెద్ద ఎత్తున తరలి రావడంతో జరిగింది పలువురు మహిళా రైతులకు స్వల్ప గాయాలయ్యాయి, రాత్రి మూడు గంటల నుండి సుమారు కిలోమీటర్ మేర భారీ వరుసలో చెప్పులు చెట్ల కొమ్మలు పెట్టి వరుసలో నిలబడ్డారు, చేగుంట మండలంలోని జర్నలిస్టులు సైతం ఇబ్బందులు కలగకుండా వరుసలో నిలబెట్టి టోకెన్లు అందజేశారు, గత నాలుగు రోజులుగా యూరియా కోసం పడిగాపులు కాస్తున్నామని ఆరోగ్య పరిస్థితులు బాగా లేకుండా యూరియా కోసం వరుసలో నిలబడడం జరుగుతుందని మహిళా రైతులు కన్నీరు మున్నిరయ్యారు, చేగుంట మండల కేంద్రంతోపాటు మక్కరాజుపేట గ్రామానికి సుమారు 2000 ఏరియా బస్తాలు అందజేసినట్టు మండల వ్యవసాయ అధికారి హరిప్రసాద్ తెలిపారు, గతంలో ఎప్పుడు లేని విధంగా యూరియా కష్టాలు ఎదుర్కొంటున్నామని, వరి నాటు వేసి సుమారు నెలరోజులు గడుస్తున్నా యూరియా మందు వరి పొలానికి వేయకపోవడంతో



పంట దిగుబడి సరిగ్గా రాదని, అధికారులు స్పందించి యూరియా మందు వేసే సమయానికి రైతులకు సరిపడా యూరియా మందులు అందించాలని రైతుల డిమాండ్ చేశారు, ఓవైపు వర్షం కురుస్తున్న రైతులు యూరియా కోసం వరుసలో నిలబడ్డారు, రైతుల పెద్ద ఎత్తున పిల్లలు రావడంతో స్థానిక ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి ఎలాంటి గొడవలు జరగకుండా ఉండేందుకు తన సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు,

## తైబజార్ వసూలు రద్దు తో ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం...



**రామాయంపేట సెప్టెంబర్ 13( మన వార్తా ప్రతినిధి )** రామయంపేట మున్సిపల్ పట్టణంలో కూరగాయల మార్కెట్లోతైబజార్ వసూలును రద్దు చేసిన సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ చిత్రపటానికి కూరగాయల వ్యాపారులు పాలాభిషేకం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా టి పి సి సి రాష్ట్ర కార్యదర్శి చౌదరి సుప్రభాతారావు మాట్లాడుతూ పేదల పక్షపాతి పేదల కోసం నిరంతరం కష్టపడే వ్యక్తి మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ అని ఆయన అన్నారు, కూరగాయల మార్కెట్లలో తైబజార్ వసూలు చేయకూడదని చిన్న చిన్న వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని తెలుసుకొని పేదల కోసం ఆయన తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయమని ఆయన తెలిపారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ పేదల కోసం పరితపించే వ్యక్తిగా కూరగాయల మార్కెట్లో రైతులే కూరగాయలు తీసుకువచ్చి అమ్ముకుంటారని వారి వద్ద తైబజార్ వసూలు చేయకూడదని, ఎవరైనా వసూలు చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని చెప్పడంతో చిన్నచిన్న వ్యాపారులలో ఆనందం వెల్లి విరిసింది, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, ప్రకాష్, సుందర్ సింగ్, స్వామి, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## మృతిచెందిన కుటుంబ సభ్యులకు అండగా నేనున్నా...



**మల్యాల, సెప్టెంబర్ 13(మన వార్త ప్రతినిధి)** మల్యాల మండలం లంబాడిపెల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన ఇటిక్యాల రాజన్న కుటుంబ సభ్యులను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ శనివారం పరామర్శించారు. వీరితోపాటు మండలంలోని తక్కలపల్లి గ్రామంలో బండారి లక్ష్మయగౌడ్, భూసారపు పోచమల్లు, బండారి శంకరయ్య కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వారి వెంట మాజీ జెడ్పీటీసీ రామ్మోహన్ రావు, కుమారస్వామి, దొంతరవేణి శేఖర్, మిట్టపల్లి దశరథం తదితరులు ఉన్నారు.

## కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం



**-స్ట్రక్చర్ కమిటీ లో జరిగిన ఒప్పందాలు సర్క్యులర్ లు జారీ చేయకుండా జాప్యం చేస్తుండటం పట్ల గుర్తింపు కార్మిక సంఘం కన్నెర్ర...**

**-కొత్తగూడెం ఏరియాలో కార్మికులతో సమావేశాలు ఏర్పాటు చేసి యాజమాన్యం మొండి వైఖరిని వివరించిన గుర్తింపు కార్మిక సంఘం నాయకులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)** ఏఐటీయూసీ కొత్తగూడెం బ్రాంచ్ నాయకులు కొత్తగూడెం ఏరియా లో అన్ని మైన్ మరియు డిపార్ట్మెంట్ లలో గేట్ మీటింగ్స్ ఏర్పాటు చేశారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో జరగాల్సిన సీఎండీ స్థాయి స్ట్రక్చర్కమిటీసమావేశాన్నిబహిష్కరించిన పలు విషయాలును కార్మికులకు వివరించారు.గత సంవత్సర కాలంగా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పలు కార్మిక సమస్యల పై రెండు సార్లు డైరెక్టర్ పా మరియు ఒకసారి సంస్థ సి.ఎం.డితో పలు అంశాల మీద చర్చ చేసి సత్వరమే కీలక నిర్ణయాలు తీసుకుని వాటిని అమలుపరుస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం ఇప్పటికీ ఆ సమస్యల పట్ల సర్క్యులర్ లు జారీచేయకుండా జాప్యం చేస్తుండటం మితిమీరిన రాజకీయ జోక్యం తో కార్మిక సమస్యలను పక్కదారి పట్టించడం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మీటింగ్ లో మారుపేర్ల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన యాజమాన్యం వాటి అమలకు అడ్వకేట్ జనరల్ తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని దాటవేస్తూ కనీసం సమస్య పరిష్కారం కోసం సర్క్యులర్ లు కూడా ఇవ్వకుండా బాధిత కార్మికులను మోసం చేస్తున్నట్లు తెలిపారు.సొంత ఇంటి పథకం కింద కమిటీ వేసి విధివిధానాలు ప్రకటించి అందుకు అనుగుణంగా అమలు పరుస్తామని తెలిపిన యాజమాన్యం కనీసం కమిటీ లో సభ్యులను కూడా ఇంతవరకు ఏర్పాటు చేయలేదని అన్నారు.మెడికల్ బోర్డు విషయంలో ఏసీబీ విచారణ పేరుతో మెడికల్ బోర్డ్ నిర్వహించకుండా కార్మికుల పిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారని దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఎప్పటిలాగే యధావిధంగా బోర్డు నిర్వహించాలని డిమాండ్ చేశారు.వాస్తవ లాభాలు ప్రకటించి అందులో 35శాతం కార్మికులకు లాభాల వాటా ఇవ్వాలన్నారు.ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ విషయంలో లాభాల వాటా కు ముడి పెడుతూ యాజమాన్యం కొర్రీలు పెట్టడం సమంజసం కాదని లాభాల వాటా కార్మికుల కష్టానికి ప్రతిఫలంగా అనాడు ఏఐటీయూసీ పోరాటాలు చేసి సాధించిన హక్కు అని ఇన్కమ్ టాక్స్ పేర్క్స్ రిటర్న్స్ విషయంలో దానికి సంబంధం లేకుండా కోల్ ఇండియా మాదిరి పెర్క్స్ మీద రిటర్న్స్ యజమాన్యమే భరించాలని డిమాండ్ చేశారు.ఎన్నడు లేని విధంగా ట్రాన్స్ఫర్ పాలసీ నీ తీసుకువచ్చి కార్మికులను బదిలీ చేసే విషయంలో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. ఈ పీ ఆపరేటర్ ల విషయంలో ఒప్పుకున్న ప్రమోషన్ పాలసీ మీద కూడా ఇంతవరకు సర్క్యులర్ లు ఇవ్వలేదన్నారు.డిస్మిస్ కార్మికులకు మరొక అవకాశం ఇవ్వాలని కోరగా వారి పై నిర్ణయాన్ని నాన్చివేత ధోరణితో నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.అన్ని కేడర్ స్కీమ్ లు పరిష్కరించాలని డిమాండ్ చేయగా వాటి మీద కూడా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు.కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలని సమావేశంలో డిమాండ్ చేశారు.అర్హత కలిగిన ఓవర్మన్ ల ప్రమోషన్ పాలసీ పట్ల కూడా ఆదేశాలు జారీచేయలేదని ఖాళీలు లేవని తాత్సారం చేయడం పట్ల గుర్తింపు కార్మిక సంఘం నాయకులు మండిపడ్డారు. క్లరికల్ ఖాళీలు పూరించాలని రెండు సంవత్సరాల నుండి కనీసం క్లర్క్ పోస్ట్ ల కోసం రాతపరీక్ష కూడా పెట్టకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. -1 ప్లే డే విధానం తీసివేసి కార్మికులకు పాత పద్ధతిలోనే ప్లే డే లు, పీహెచ్డీ, ఓట్ లు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ బ్రాంచ్ కార్యదర్శి గట్టయ్య, వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, ఆఫీస్ బేరర్ సందెబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు,గుమ్మడి వీరయ్య, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్ , ఆర్ సీ హెచ్ పీ సహాయ కార్యదర్శి సురేందర్,జీకే ఓసి పిట్ కార్యదర్శి ఏం ఆర్ కే ప్రసాద్, మెంగెన్ రవి,సీనియర్ నాయకులు బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, పీవీకే అసిస్టెంట్ పిట్ కార్యదర్శి పవన్, భుక్య రమేష్,కర్రు రమేష్,గంగారాం, సుమన్,తిరుపతి, కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కార్యాశాల...



**నిజాంపేట సెప్టెంబర్ 13 ( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట మండల కేంద్రంలో శనివారం మండల అధ్యక్షులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో సేవా పక్షం సంబంధించి కార్యాశాల నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సెప్టెంబర్ 17 నుండి మహాత్మా గాంధీ పుట్టిన రోజు అక్టోబర్ 2 వరకు పార్టీకి సంబంధించిన వివిధ కార్యక్రమాలను కార్యాశాలలో వివరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీ రమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు సిద్ధిరాంరెడ్డి,కుమార్, మహేష్, అభిషేక్, బిజెపి నాయకులు అంజయ్య, లింగం, రమేష్, తిరుపతి,రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి...



**నిజాంపేట సెప్టెంబర్ 13 ( మన వార్తా ప్రతినిధి)** చెరువులో పడి యువకుడు మృతి చెందిన సంఘటన నిజాంపేట మండలం నార్లపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ మేరకు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం నార్లపూర్ గ్రామానికి చెందిన గొల్ల మహేష్(24) రోజు మాదిరిగానే ఉదయం తమ గేదెలను మేపుటకు వెళ్లి సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుప్రక్కలా వెతుకుతుండగా గ్రామ శివారులో గల హైదర్ చెరువులో మృతుని చెప్పులు కనబడడంతో చెరువులో వెతకగా శవం లభ్యమయింది. మృతుడు మహేష్ తన గేదెలను మేపుతూ బర్రెలు చెరువులోకి వెళ్లడంతో వాటిని బయటకు కొట్టేందుకు చెరువులోకి వెళ్లడంతో ప్రమాదవశాత్తు నీట మునిగి ఊపిరాడగా చనిపోయినట్లు మృతిని అన్న సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేష్ పేర్కొన్నారు.

## నందిగామ బ్రిడ్జి పనులను పరిశీలించిన ఎస్ఐ రాజేష్..




**నిజాంపేట సెప్టెంబర్ 13 ( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట, మండల పరిధిలోని నందిగామ గ్రామ శివారులో గల బ్రిడ్జి కృంగిపోవడంతో 15 రోజులుగా మెదక్ నుండి సిద్దిపేటకు రాకపోకలు అంతరాయం ఏర్పడడంతో తాత్కాలిక రోడ్డు పనులు ప్రారంభించగా ఎస్సై రాజేష్ శనివారం రోడ్డు పనులను పరిశీలించారు. తాత్కాలిక రోడ్డు పనుల విషయంలో పైపులు వేసి వాటిపై స్లాబ్ వేయడం జరిగిందని స్లాబ్ క్యూరింగ్ కోసం మరో రెండు రోజులు పడుతుందని రెండు రోజులలో రామాయంపేట నుండి సిద్దిపేటకు రాకపోకలు పునరుద్ధరిస్తామన్నారు. ఇట్టి విషయంలో వాహనదారులు ప్రజలు గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు కాంట్రాక్టర్ రాబర్ట్,మాజీ ఎంపీపీ బీజ్జాసంపత్,మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్, బిజెపి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తర తెలంగాణలో బీసీ సాధికారిత సంఘం భారీ సభ్యత్వ నమోదు ఉద్యమం

# ప్రారంభం అక్టోబర్ లో శిబిరాలు



**–మొదటి విడతలోనే 50,000 బీసీ సభ్యత్వాల నమోదు లక్ష్యం: పొలాస నరేందర్...**

**వేములవాడ సెప్టెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి )** ఉత్తర తెలంగాణలో బీసీ సాధికారిత సంఘం బలోపేతానికి సమీపవారాలలో భారీ స్థాయిలో సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేపట్టాలని ఉమ్మడి కరీంనగర్ ు ఉత్తర తెలంగాణ జిల్లా అధ్యక్షుడు పొలాస నరేందర్ ప్రకటించారు. ఆయన ప్రకారం, గ్రామ స్థాయిలో బీసీ కమిటీలు ఈ నెల చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా, మండల కమిటీలకు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఆ కమిటీల నేతృత్వంలో ఆది స్థాయిల నుండి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన బీసీ ఉద్యమాన్ని ముంచుదల చేయడం లక్ష్యంగా స్టార్ వ్యాప్తంగా అక్టోబర్ లో సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించబడనుంది. పొలాస నరేందర్ వెల్లడించిన వివరాల ప్రకారం, మొదటి విడుతలో ప్రతి నియోజకవర్గానికి సగటున 1,000 మంది చుట్టూ సభ్యత్వాన్ని నమోదు చేయటం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో మొదటి విడతలో మొత్తం 50,000 మంది సభ్యులను నమోదు చేయడం మాత్రమే కాకుండా, అనంతర రెండు విడతలలో ఒక్కోసారి 50,000ు 50,000 మంది సభ్యత్వాలను నమోదు చేయించి, మొత్తం 150,000 మంది సభ్యత్వాల లక్ష్యాన్ని చేరుకోవాలన్న సంకల్పంతో కార్యాచరణ సాగుతోందని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ప్రస్తావన తోపాటు రాష్ట్రవ్యాప్తంగా బీసీ సాధికారిత సంఘం బలోపేతం కోసం కూడా అనురూప చర్యలు జాతీయ స్థాయిలో చేపట్టబడుతాయి అని నరేందర్ తెలిపారు.సమయ ప్రణాళిక: ు గ్రామ స్థాయిలో కమిటీల ఏర్పాటును ఈ నెల చివరగా పూర్తి చేయాలని సూచిస్తూ, అక్టోబర్ నెలలో గ్రామ, మండల, డివిజన్ మరియు జిల్లా స్థాయిలలో సమగ్ర సభ్యత్వ నమోదు శిబిరాలు నిర్వహించబడతాయని అధికారిక నోటీసులో తెలిపింది. ప్రాథమికరూపంలో నియోజకవర్గాల వారీగా టార్గెట్ అమలు చేయడానికి భారత్ వ్యాప్తంగా అనుసరించిన ప్రణాళిక ప్రకారం ముందుగా 50,000 సభ్యత్వాల నమోదు పూర్తి చేయడం లక్ష్యంగా పెట్టబడింది.పారదర్శకం మరియు సమన్వయం: ు సభ్యత్వ నమోదు ప్రక్రియలో పారదర్శకత, సరైన నమోదు ప్రక్రియ, నిర్దిష్ట గుర్తింపు పత్రాల ధృవీకరణ, డేటా రక్షణ మరియు సభ్యులకు సక్రమ సమాచారం అందజేయడం మొదలైన అంశాలను ముఖ్యంగా తీసుకుంటామని సంఘం స్పష్టం చేసింది. జిల్లా, మండల కార్యనిర్వాహకులు మరియు గ్రామ కమిటీ నాయకులు సభ్యత్వాల సమగ్ర నిఘామణి కోసం బాధ్యత వహించాలని సూచించారు.సంఘం ప్రతినిధుల పిలుపు: ు సంఘం నాయకులు అన్ని వర్గాల ప్రజలను, గ్రామ నాయకులను, విద్యార్థులను, యువకుల సంఘాలను, సామాజిక కార్యకర్తలను మరియు ప్రభుత్వం సంభందిత అధికారులను సంఘ కార్యాలు విజయవంతంగా చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొలాస నరేందర్ చివరగా చెప్పారు: “బీసీల స్వాభిమాన పోరాటానికి రాజ్య సమూహంగా నిలబడి, ప్రతి గ్రామం నుంచి బలమైన ప్రతినిధులతో మనం ముందుకు వెళుదాం ు ఇది ఒక సమాజపు మార్పు ఉద్యమమే అన్నారు ”

## ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత మర్రి అవినాష్ పటేల్ కు సన్మానం



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** మట్టిలో మాణిక్యం. హలం పట్టిన చేతితో, కలం పట్టి ఎంతోమంది పేద విద్యార్థులకు విద్యను అందిస్తూ కరీంనగర్ జిల్లా తెలుగు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన మర్రి అవినాష్ పటేల్ ను శనివారం జమ్మికుంట మండల మున్నూరుకాపు సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. మొదటినుండి సామాజిక స్పృహ కలిగిన అవినాష్ నిరంతరం అనేక సామాజిక సేవలలో పాల్గొంటు, సాహిత్యముపై మక్కువతో రచనలు చేస్తూ ‘తండ్లాట’అనే కవిత సంకలానాన్ని వేయడం జరిగిందని, మున్నూరు కాపుముద్దుబిడ్డ మా అందరికి గర్వకారణమని జమ్మికుంట మండల మున్నూరు కాపు నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకులు కడెం జనార్ధన్, ఆకుల రాజేందర్, పొనగంటి సంపత్ కుమార్,( పి.ఎ.సి.ఎస్ చైర్మన్)ఆకుల పోచయ్య, పొనగంటి రవికుమార్ (పీజే ఆర్),ఊడుగుల మహేందర్, పొనగంటి సందీప్, సిరియాల విజయ్,పొనగంటి ప్రశాంత్,ఆకుల రాము, ఆకుల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ కృష్ణయ్య జన్మదిన వేడుకలు...



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య జన్మదినం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో స్థానిక డీసీఎంఎస్ కాంప్లెక్స్ లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ బీసీల సంక్షేమ సారధి ,అహర్నిశలు పోరాడే వ్యక్తి ఆర్ కృష్ణయ్య ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఇంకా మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆ దేవున్నీ మనస్ఫూర్తిగా ప్రార్థించామని తెలిపారు.అనునిత్యం ప్రజా సేవలో ఉండాలని ఇంకా ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు సలీం ,రమేష్ ,సురేష్, వెంకటేష్ ,మహేందర్, రాజు, లింగయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు .

## విహెచ్పి ముఖ్య కార్యకర్తల సమావేశం, ముఖ్యఅతిథిగా హాజరైన విహెచ్పి జిల్లా అధ్యక్షులు పాండు



**నార్సింగి సెప్టెంబర్ 13( మన వార్తా ప్రతినిధి )** మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హమి మేరకు 2000 పెన్షన్ ను 40000 పెంచుతామని, 4000 పెన్షన్ ను 6000 లకు పెంచుతామని చెప్పి అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు పెంచకుండా పెన్షన్ల పెంపకం విషయంలో మౌనం వహించడం ప్రభుత్వానికి తగదని అన్నారు.రాష్ట్రంలో 50లక్షల పైగా పెన్షన్ దారులు ఉన్నప్పటికీ పెన్షన్ పై ఆధార పడే జీవనం కొనసాగిస్తున్న కుంటుంబాలు చాలావరకు ఉన్నాయిని తెలిపారు. అట్లాగే పది సంవత్సరాల నుంచి పెండింగ్ లో ఉన్న వృద్ధుల,వింతంతు, ఒంటరి మహిళ, బీడి కార్మీకులు, చేనేత,గీత కార్మికులు,వికలాంగులు పెన్షన్లు వెంటనే మంజారి చేయాలిని డిమాండ్ చేశారు. అనంతరం నూతన మండల వికలాంగుల కమిటీని ఎన్నుకున్నారు.ఈ కార్యక్ర మంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్య దర్శి కుమ్మరి కుమార్,మహిళ అధ్యక్షురాలు స్వరూప,ఎమ్మార్పీఎస్ నార్సింగి మండల అధ్యక్షులు చిగుల్లపల్లి ప్రభాకర్, మండల ఇంచార్జ్ బోడ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి పాలాభిషేకం



**నిజాంపేట సెప్టెంబర్ 13 ( మన వార్తా ప్రతినిధి )** మెదక్ ఎంపీ రఘునందన్ రావు సొంత నిధుల నుండి నిజాంపేట మండలం నందిగామ గ్రామానికి సెంట్రల్ సోలార్ లైట్లను అందించగా శనివారం సోలార్ లైట్లను గ్రామ సభ తీర్మానం మేరకు ఓపెన్ జిమ్ కు కేటాయించిన స్థలంలో సెంట్రల్ సోలార్ లైట్లను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. సెంట్రల్ సోలార్ లైట్లు ఏర్పాటుకు కృషి చేసిన ఎంపీ రఘునందన్ రావు చిత్రపటానికి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రమేష్, మండల అధ్యక్షుడు శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, బాజా అంజయ్య, అభిషేక్ రెడ్డి, నాలం నాగరాజు గౌడ్, భాజ దేవేందర్,కిషన్ నాయక్, నక్క స్వామి, దురగోళ్ళమహేష్, మహంకాళి,తదితరులు పాల్గొన్నారు.

## శేషగిరి నగర్ గ్రామపంచాయతీ అభివృద్ధి పనులకు. శంకుస్థాపన. కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**–సిపిఐ మహిళా జిల్లా నాయకురాలు కరిష రత్నకుమారి...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలోని. శేషగిరి నగర గ్రామపంచాయతీలో. సోమవారం. 15వ తారీఖున. సీసీ రోడ్ల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేస్తున్న. స్థానిక ఎమ్మెల్యే. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి. కూనమనేని సాంబశివరావు. మారుమూల ప్రాంతం అయినా. శేషగిరి నగర్ గ్రామపంచాయతీ. అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న మా పంచాయతీని ఎమ్మెల్యే సొరవతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన. మన శాసన సభ్యులకి. శేషగిరి నగర గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గత ప్రభుత్వాలు పనిచేసిన గాని. శేషగిరి నగర్ గ్రామపంచాయతీలో. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా స్తంభించి. డ్రైనేజీలు లేక గుట్ట నుండి వచ్చే వరద రోడ్లమీద ప్రవహించి ఇళ్లల్లోకి వస్తుంటే ప్రజలు ఎన్నో ఇబ్బందుల కు గురవుతున్నారు. తమరు గమనించి మా గ్రామం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని డ్రైనేజీ వ్యవస్థను మంజూరు చేయాలని మా ప్రాంత ప్రజలు వేడుకొను చున్నారు. అలానే పోస్ట్ ఆఫీస్ నుంచి. హేమచంద్రపురం. బైపాస్ రోడ్డును. త్వరగా ప్రారంభించే లా చేయాలని కోరుకుంటున్నాము. ఈ రోడ్డు వెంబడి భారీ వాహనాలు. నడుపుతుండగా. పెద్ద పెద్ద గుంటలు గా ఏర్పడి. ప్రజలకు, బడి పిల్లలకు, ఇబ్బందికరంగా మారాయని. దారి వెంబటి దుమ్ము దూలతో. ప్రజలు అనేక రోగాల బారిన పడుతున్నారని అలా పడకుండా, తమరు సొరవ తీసుకొని నగర ప్రజల. కష్టాలు తీర్చాలని. మా ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే మా గ్రామానికి అంగన్వాడి స్కూలు, సైడ్ కాలువలు, మరికొన్ని గల్లీ రోడ్లు కూడా మంజూరు చేయగలరని మా గ్రామం తరపున తెలియజేస్తున్నాము, ఈ కార్యక్రమంలో.కరిష రత్నకుమారి,మాజీ వార్డ్ మెంబర్. బానోతు శాంతి. గుంటి సునీత, రేణిగుంట్ల లక్ష్మి, కుంటి పుష్ప, రాజమణి, కోటేశ్వరి లక్ష్మి,, వెంకటమ్మ, ప్రసన్న, వెంకట నరసమ్మ,తదితరులు పాల్గొన్నారు

# నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటా



**– సామాజికవేత్త సబ్బని వెంకట్...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**

హుజరాబాద్ నియోజకవర్గం లోని పాలు ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ హాస్టలను పరిశీలించిన సామాజికవేత్త సబ్బని వెంకట్ పరిశీలించారు.నియోజకవర్గంలోని పలు పాఠశాలలో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులను వారి సమస్యలను సబ్బని వెంకట్ అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు వారి సమస్యలను సబ్బని వెంకట్ కు తెలియజేశారు.విద్యార్థుల సమస్యలను ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన సబ్బని వెంకట్. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ ను పాటు ఫ్యాకల్టీ టీచర్లను ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా విద్యార్థుల కు హామీ ఇచ్చారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కాంగ్రెస్ నాయకులు...



**రామాయంపేట సెప్టెంబర్ 13( మన వార్తా ప్రతినిధి)** రామాయంపేట పట్టణ సుందరికరంలో భాగంగా సంగారెడ్డి నుండి ఎల్కతుర్తి వెళ్లే 765 డిజి ప్రధాన రహదారిపై సిద్దిపేట వెళ్లే రహదారి డివైడర్ మధ్యలో బటర్ల్గై ఏర్పాటుకు కాంగ్రెస్ నాయకుల శంకుస్థాపన చేశారు, దాదాపు ఒక కోటి 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించే పనులను టీపీసీసీ రాష్ట్ర నాయకులు చౌదరి సుప్రభాత రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ ఎంపీపీ రమేష్ రెడ్డిలు శంకుస్థాపన చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట అభివృద్ధి కోసం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందని, పట్టణ సుందరీకరణ కోసం ఫ్లడ్లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలిపారు, టెండర్లు పూర్తయి పనులు చేస్తే సంవత్సరాలు గడిచిన గతంలో బిల్లులు రాలేవని దీంతో కాంట్రాక్టర్లు పనులు చేయకుండా పోయారని ప్రస్తుతం ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ ప్రత్యేక చొరవతో నిధులు కేటాయించి పనులు చేపడం జరుగుతుందని వారు, మహిళలు బతుకమ్మ ఆడాలంటే చీకట్లో చాలా ఇబ్బంది పడ్డ రోజులు చాలా ఉన్నాయని ప్రస్తుతం బతుకమ్మ పండుగ వరకు మహిళలు బతుకమ్మ సంతోషంగా జరుపుకునే విధంగా చెరువు కట్టల పైన కూడా లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయడం జరుగుతుందని వారన్నారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాఫ్ యాదగిరి, మాజీ ఎంపీపీ రమేష్, టిపిసిసి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు, ప్రకాష్, సుందర్ సింగ్, డాకి స్వామి, విప్లవ్, పోచమ్మల అశ్విని శ్రీనివాస్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## కొత్తగూడెం జాతీయ లోక్ అదాలత్ కు అనూహ్యస్పందన




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)** కొత్తగూడెం జిల్లా కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ లోక్ అదాలత్‌కు కక్షిదారుల నుండి అనూహ్య స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అన్ని కోర్టుల్లో 11 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈసారి జాతీయ లోక్ అదాలత్‌కు అనూహ్య స్పందన లభించిందని చెప్పారు. రాజీమార్గంలో కేసుల పరిష్కారంకోసం కక్షిదారులు పెద్దఎత్తున ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఇందుకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు యంత్రాంగం చేసిన కృషిని కొనియాడారు.వైవాహిక వివాదాన్ని సామరస్యంతో పరిష్కరించుకొని ఒక్కటైన దంపతులకు అవార్డు అందజేసి అభినందించారు. రాజీమార్గమే రాజమార్గమని, చిన్న తగాదాలను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకుని స్నేహపూర్వక వాతావరణంలో ఉండాలని కక్షిదారులకు సూచించారు. కేసులను పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ మంచి అవకాశం కల్పిస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై అవార్డు పాస్ చేస్తే అది అంతిమ తీర్పు అవుతుందన్నారు. కక్షిదారులకు పులిహోర, మంచినీటి సదుపాయాన్ని ఎస్బిఐ వారి సౌజన్యంతో కల్పించారు.ఈ కార్యక్రమంలో మెజిస్ట్రేట్లు కె. సాయి శ్రీ, బి. రవికుమార్, వి.వినయ్ కుమార్, స్పెషల్ జ్యుడిషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు , పి. పివిడి లక్ష్మి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జే .గోపికృష్ణ, ప్రధాన కార్యదర్శి బాగం మాధవరావు, చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వి. పురుషోత్తం రావు, డిప్యూటీ లీగల్ఎయిడ్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్-జూనియర్ న్యాయవాదులు, బ్యాంక్ అధికారులు, పోలీసు అధికారులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కిరణ్ కుమార్, కోర్టు సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

## అల్వాల్‌లో సెంట్రింగ్ డబ్బాల దొంగతనాలు కాంట్రాక్టర్ల ఆవేదన



**మేడ్చల మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 13 మన వార్త :** అల్వాల్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధిలో ఇటీవల వరుస దొంగతనాలు కాంట్రాక్టర్లను తీవ్ర ఆర్థిక నష్టాలకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా నిర్మాణ రంగంలో కీలకంగా ఉపయోగించే సెంట్రింగ్ డబ్బాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలు పెరిగిపోవడం, కాంట్రాక్టర్లలో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది.కాంట్రాక్టర్ల వేదన సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.వై. కృష్ణ మాట్లాడుతూ, గత రెండు నెలలుగా అల్వాల్ పరిధిలో వరుసగా సెంట్రింగ్ డబ్బాలు దొంగతనాలకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.అసోసియేషన్‌కు చెందిన కాంట్రాక్టర్ల వద్ద నుండి ఇప్పటివరకు దాదాపు రూ.20 లక్షల విలువ చేసే సెంట్రింగ్ డబ్బాలు దొంగలించబడ్డాయి. ప్రతిరోజూ ఇలాగే కొనసాగితే మేము అప్పుల్లో మునిగి పోతాం. ఇక ఆత్మహత్య తప్ప మాకు మరొక మార్గం లేకుండా పోతుంది అని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.దొంగల కొత్త పద్ధతులు దొంగలు పలు రకాలుగా ఈ చోరీలకు పాల్పడుతున్నారని అసోసియేషన్ సభ్యులు తెలిపారు.జిహెచ్ఎంసి చెత్త సేకరణ ఆటోలతో వచ్చి సెంట్రింగ్ డబ్బాలను ఎత్తుకెళ్తున్నారని ఆరోపించారు.మహిళలు కూడా పాల్గొని, చేతి సంచుల్లో చిన్న కోలం బాక్స్‌లు నింపుకొని తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయినట్లు వెల్లడించారు.పోలీసులకు ఫిర్యాదులు కానీ స్పందన లేకపోవడంపై అసంతృప్తి కాంట్రాక్టర్లు గతంలో అల్వాల్, బొల్లారం, పేట్ బషీర్బాగ్ పోలీస్ స్టేషన్లలో పలు ఫిర్యాదులు చేసినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి కఠిన చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. సెప్టెంబర్ 4న అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసినట్లు జి.వై. కృష్ణ తెలిపారు.సీసీ కెమెరా ఫుటేజీలు కూడా పోలీసులకు అందజేశామని, అయినప్పటికీ కేసు విచారణలో నిర్లక్ష్యం కనిపిస్తోందని వాపోయారు.దొంగలకు క్రిమినల్ రికార్డు లేకపోవడం వల్లే పోలీసులు పట్టించుకోవడం లేదని



అసోసియేషన్ సభ్యులు విమర్శించారు.నిర్మాణ రంగంపై ప్రతికూల ప్రభావం సెంట్రింగ్ డబ్బాలు నిర్మాణ రంగానికి పునాది వంటివి. అవి లేకపోతే భవనాలు, గోడలు, స్లాబులు వేసే పనులు ఆగిపోతాయి.దొంగతనాల కారణంగా కాంట్రాక్టర్లు అప్పుల్లో మునిగిపోతున్నారు.పనులు నిలిచిపోవడంతో కార్మికులకు వేతనాలు చెల్లించలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిర్మాణ రంగం మొత్తం నష్టపోతుందని అసోసియేషన్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పోలీసులకు అసోసియేషన్ డిమాండ్ ఇక ఆలస్యం చేయకుండా ఈ దొంగలపై కఠిన చర్యలు తీసుకోవాలి. మేము సమర్పించిన ఫుటేజీల ఆధారంగా వెంటనే దర్యాప్తు జరపాలి. లేకపోతే నిర్మాణ రంగంలో పనిచేసే వందలాది కుటుంబాలు రోడ్డున పడతాయి అని సెంట్రింగ్ కాంట్రాక్ట్ అసోసియేషన్ స్పష్టం చేసింది.

## ఘనంగా మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య జన్మదిన వేడుకలు..



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల మాజీ ఎంపీపీ గుడిసె అయిలయ్య జన్మదిన వేడుకలు శనివారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీ ఉట్కూరి వెంకట రమణారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్,అంతగిరి పోచమ్మ ఆలయ చైర్మన్ కొలపూరి అంతగిరి,అలాగే మండలంలోని వివిధ గ్రామాల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు,సర్పంచులు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు,యువజన సంఘాల సభ్యులు,వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్లు వేశారు కల్వర్టు మర్చిపోయారు



**-గొల్లగూడెంలో మురుగు నీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు...**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం గొల్లగూడెం గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణం ప్రజలకు ఇబ్బందికరంగా మారింది. రోడ్లు వేసినప్పుడు కల్వర్టు బొంగులు కిందివేయకపోవడంతో వర్షం పడిన ప్రతిసారి నీరు నిల్వవడంతో సమస్యలు తీవ్రమయ్యాయి.గ్రామంలోని వీర్ల కన్నయ్య ఇంటి దగ్గర, బొడ్రాయి సెంటర్ వద్ద, జక్కుల ఫాల్గుణ ఇంటి సమీపంలో, బోధ సత్యనారాయణ ఇంటి దగ్గర పరిస్థితి మరింత దారుణంగా మారింది. నీరు పారకపోవడంతో మురుగు నిల్వవడంతో దుర్వాసన వ్యాపించి, రాకపోకలు తీవ్రంగా అంతరాయం కలిగిస్తున్నాయి.గ్రామస్తులు మాట్లాడుతూ ం "రోడ్లు వేయడమే గాక, డ్రైనేజీ సదుపాయాలు కల్పించాల్సింది. ఇప్పుడు రోడ్లు వేసిన తర్వాత ఇళ్లు నీట మునిగిపోతున్నాయి. మా సమస్యలను అధికారులు గమనించి వెంటనే పరిష్కరించాలి" అని ఆవేదన వ్యక్తం చేశారు.స్థానిక ప్రజలు సంబంధిత శాఖ అధికారులు తక్షణమే కల్వర్టు ఏర్పాటు చేసి, నీటి పారుదల సమస్యకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.

## వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సాధారణ సమావేశం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** వ్యవసాయ పాలకవర్గం తో మార్కెట్ చైర్మెన్ పుల్లూరి స్వప్నా సదానందం శనివారం సాధారణ సమావేశం నిర్వహించారు.మార్కెట్ కు సంబంధించిన పలు అంశాలపై చర్చించి తీర్మానం చేశారు.జూన్ ,జూలై ,ఆగస్టు మాసాలకు సంబంధించిన సమీక్షించారు. పాత వ్యవసాయ మార్కెట్ ప్రహరీ గోడ మరమత్తులు, రంగులు వేయాలని, అదేవిధంగా పంటలకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయాలని, పత్తి మార్కెట్లో సిసి ఫ్లోరింగ్, మధ్యలో తారు వేయుట, మరుగుదొడ్లను మరమత చేయుట పలు అంశాలపై చర్చించి ఆమోదం తెలిపినట్లు చైర్మెన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి , సభ్యులు శ్రీపతి రెడ్డి, సతీష్, సదానందం, రాజేశ్వరరావు, శ్రీనివాస్, సురేష్, రషీద్ పాషా, శ్యామ్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీలాద్-ఉన్-నబీ ఆహ్వాన పత్రం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 13 మన వార్త:** అల్వాల్ సర్కిల్ 133వ డివిజన్ మచ్చబొల్లారం పరిధిలో బిఆర్ఎస్ నేత మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో ప్రతినిధులు అల్వాల్ మన వార్త రిపోర్టర్ అంతోని ని మర్యాదపూర్వకంగా కలిసి, రాబోయే మీలాద్-ఉన్-నబీ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. ఈ సందర్భంగా మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ, "మీలాద్-ఉన్-నబీ మహోత్సవం మతసౌహార్దానికి ప్రతీక. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకోవడం ద్వారా సామరస్య వాతావరణం నెలకొంటుంది అని అన్నారు.కార్యక్రమంలో మహేష్ చెలిమెల, శోభన్, అఫ్జల్ పాల్గొన్నారు. నాయకులు ఈ వేడుకలో స్థానిక ప్రజలంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## ప్రతాప్ రెడ్డి ని పరామర్శించిన టీజీడీజెసి నాయకులు




**గజ్వేల్ సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి** అటవి అభివృద్ధి సంస్థ రాష్ట్ర మాజీ చైర్మన్, గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ వంటేరు ప్రతాప్ రెడ్డి ని తెలంగాణ దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిడిజెఎసి) నాయకులు బొంగోని శ్రీశైలం గౌడ్, పిడిచేటి నారాయణ, తన్నీరు సాయిలు పరామర్శించారు. ప్రతాప్ రెడ్డి మాతృమూర్తి వజ్రమ్మ వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం నాడు జగదేవపూర్ మండలం దౌలపూర్ లో వంటేరు వజ్రమ్మ చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టిజిడిజెఏసి నాయకులు గూడూరి దుర్గయ్య, పోతుల నర్సింలు, పేర్ల నర్సింలు, నీరుడి నర్సింలు, గుంట్టి ఐలయ్య, గూడూరి బాబు, శివలింగు సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యతో పాటు విభిన్న వృత్తుల్లో రాణించాలి ఎమ్మెల్సీ యాదవరెడ్డి




**గజ్వేల్ సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రగతి జూనియర్ కళాశాల, యం. పి.హచ్.డబ్ల్యు ప్రథమ సం. విద్యార్థినులకు క్యాపింగ్ వేడుకలు కార్యక్రమాన్ని స్థానిక కోలా అభిరామ్ గార్డెన్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నర్సింగ్ వృత్తి విద్యా కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థినులను అభినందించారు. మీరు ఎంచుకున్న నర్సింగ్ వృత్తి చాలా పవిత్రమైనదని, భాద్యతతో కూడుకొన్నదని..మీరు భవిష్యత్తులో ఈ వృత్తిలో బాగా రాణించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ అంబాదాస్ మాట్లాడుతూ ఈ రోజు నుండి నర్సింగ్ వృత్తిలో ప్రవేశిస్తున్న విద్యార్థినులను అభినందించారు.కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ.విద్యార్థినులు కష్టపడి చదువుకొని,భవిష్యత్తులో నర్సింగ్ వృత్తి లో బాగా రాణించి ప్రజలకు సేవ చేయాలని కోరారు. స్పెషల్ గెస్ట్ గా నర్సింగ్ ఆఫీసర్ వరలక్ష్మి హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగిస్తూ..భవిష్యత్తులో మీరు నర్సింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడాలని ఆకాంక్షించారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల నర్సింగ్ ఉపన్యాసకులు సంధ్య,నిరీక్షణ మరియు మిగతా ఉపన్యాసకులుభాస్కర్. రెడ్డి ,బిక్షపతి,అనిల్,కృష్ణ,కనకరాజు,సాయినాథ్,భానుచందర్,సంతోషికుమారి,అస్మా ఖానమ్, భాస్కర్,రవి పాల్గొన్నారు

## మీలాద్-ఉన్-నబీ ఆహ్వాన పత్రం కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 13 మన వార్త :** అల్వాల్ సర్కిల్ 133వ డివిజన్ మచ్చబొల్లారం పరిధిలో బిఆర్ఎస్ నేత మహమ్మద్ జావిద్ ఆధ్వర్యంలో ప్రతినిధులు 134వ అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి, రాబోయే మీలాద్-ఉన్-నబీ మహోత్సవానికి ప్రత్యేక ఆహ్వానం అందజేశారు.ఈ సందర్భంగా మహమ్మద్ జావిద్ మాట్లాడుతూ, “మీలాద్-ఉన్-నబీ మహోత్సవం మతసౌహార్దానికి ప్రతీక. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి జరుపుకోవడం ద్వారా సామరస్య వాతావరణం నెలకొంటుంది” అని పేర్కొన్నారు.కార్యక్రమంలో మహేష్ చెలిమెల, శోభన్, అఫ్జల్ పాల్గొన్నారు. నాయకులు స్థానిక ప్రజలందరూ ఈ మహోత్సవంలో భాగస్వామ్యం కావాలని, ఐకమత్యం మరియు సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## అనాధ చిన్నారులకు అండగా ఉంటా...



**-ఎన్నారై ప్రజా సేవకుడు కంజర్ల చంద్రశేఖర్...**

**చిన్నశంకరంపేట సెప్టెంబర్ 13 ( మన వార్తా ప్రతినిధి )**

అనాధ చిన్నారులకు అండగా ఉంటానని ఎన్నారై, ప్రజా సేవకుడు కంజర్ల చంద్రశేఖర్ అన్నారు. చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని బుడగ జంగాల కాలనీలో గత కొన్ని నెలల క్రితం తల్లిదండ్రులను కోల్పోయి ముగ్గురు చిన్నారులు అనాధలుగా మారారు. శనివారం ఎన్ఆర్ఐ, సంఘసేవకుడు చంద్రశేఖర్ జన్మదినము సందర్భంగా ముగ్గురు అనాధ పిల్లల పేరుపైన ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున పిక్సుడ్ డిపాజిట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధ పిల్లలకు చదువుల నిమిత్తం ఖర్చులు భరిస్తానని భరోసా ఇచ్చారు. ప్రజలకు సేవ చేయడం సంతోషంగా ఉందని, ప్రజలు ఆశీర్వదిస్తే ప్రజాసేవలో ముందుకు సాగుతానన్నారు. పేదలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలుస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ఇంకా ఎవరైనా అనాధలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వారికి కూడా ఆర్థిక సహాయం అందిస్తానని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో నిద్రబోయిన స్వామి, కుమ్మరి లింగం, శ్రీమన్, సాజిద్, రాజు, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఆరుకుటి మల్లేశం



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు ఆరుకుటి మల్లేశం,స్టేట్ టీచర్స్ యూనియన్ (తెలంగాణ రాష్ట్రం) రాజన్న సిరిసిల్లా జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ప్రస్తుతానికి ఆయన ఆరెపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నారు.నిబద్ధతతో పనిచేసే,సహచర ఉపాధ్యాయుల మధ్య విశ్వసనీయతను సంపాదించుకున్న మల్లేశం,ఎన్నిక అనంతరం మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం,సంఘ బలోపేతం కోసం నిత్య కృషి చేస్తాను అని హామీ ఇచ్చారు.మల్లేశం నియామకం పట్ల మండలంలోని పలు ఉపాధ్యాయులు,రాజకీయ నాయకులు,పాత్రికేయ మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.

## మచ్చబొల్లారం హరిజన బస్తీలో డ్రైనేజ్ పనుల ప్రారంభం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 13 మన వార్త :**అల్వాల్ సర్కిల్ పరిధిలోని మచ్చబొల్లారం హరిజన బస్తీలో, స్థానికులు చాలాకాలంగా ఎదుర్కొంటున్న డ్రైనేజ్ సమస్యలకు పరిష్కారం లభించనుంది. ఈ ప్రాంతం తక్కువ ఎత్తులో ఉ ండటంతో వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, 200 మిల్లీమీటర్ల వ్యాసం గల డ్రైనేజ్ లైన్ పనులను కార్పొరేటర్ రాజ్ జేతేందర్ నాథ్ ప్రారంభించారు. రూ. 6.5 లక్షల వ్యయంతో పనులు ఈ పనులు రూ. 6.5 లక్షల నిధులతో, బోర్డు ద్వారా కార్పొరేటర్ నిధుల కేటాయింపుతో చేపట్టబడ్డాయి. పనుల ప్రారంభంతో బస్తీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ ప్రతినిధులు, స్థానిక ప్రజలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, శ్రీశైలమ్ యాదవ్, సర్వేష్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, లడ్డూ, వెంకటేష్, విష్ణు రావు, దేవ, రవి, సుందీప్ రెడ్డి, వెంకట్, మల్లేష్, శ్రవణ్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## *కౌకూర్ సమల లక్ష్మి నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్యలు : పరిష్కారం తీసుకొస్తామని ఎమ్మెల్యే హామీ*



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 13 మన వార్త :** కౌకూర్‌లోని సమల లక్ష్మి నగర్ కాలనీ, ఎం.బి. దర్గా వెనుక ప్రాంతంలో డ్రైనేజ్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కాలనీ వాసులు పలుమార్లు సమస్యలను ప్రస్తావించినప్పటికీ, ఇంకా శాశ్వత పరిష్కారం లభించలేదు. ఈ నేపథ్యంలో, బిఆర్ఎస్ నాయకుడు బండారి లక్ష్మణ్ యాదవ్ ఆధ్వర్యంలో కాలనీ ప్రతినిధులు రంగయ్య, పవన్, రాజు, కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుని, డ్రైనేజ్ లైన్ సమస్యలను వివరించారు.కాలనీలో వర్షాకాలం వచ్చేసరికి నీరు నిలిచి, కాలుష్యం వ్యాపిస్తోందని, వెంటనే నూతన డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు.ప్రజల సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సంబంధిత శాఖాధికారులను సంప్రదించి, డ్రైనేజ్ సమస్యకు త్వరితగతిన పరిష్కారం తీసుకొస్తామని హామీ ఇచ్చారు.

## స్వర్ణగిరీశునికి ఘనంగా వసంతోత్సవ సేవ...



**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 13 / మన వార్త జిల్లా ప్రతినిధి** కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో శనివారం రోజున ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను ఘనంగా చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు , ఆలయ చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు , ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ స్వామి తెలిపారు. శ్రీ అష్టలక్ష్మి మండపం లో శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతాలు అనగా పసుపు సుగంధ ద్రవ్యాలతో వసంతోత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి కళ్యాణ మండపంలో ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో స్వామివారి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగా నేడు సుమారు 5000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6 గంటలకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో భక్తులు గోవింద నామాలను పఠిస్తూ మంగళ వాయిద్యాల నడుమ ఊరేగిస్తూ ఆలయానికి విచ్చేసిన భక్తులు , ఆలయ నిర్వాహకులు తిరువీధి ఉత్సవ సేవను కనుల పండుగగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. భారతదేశంలో ఎక్కడ లేని విధంగా స్వర్ణగిరి ఆలయ ప్రాంగణంలో కొలువుతీరిన శ్రీ జల నారాయణ స్వామికి ఆలయ ప్రధాన అర్చకులు శ్రావణ్ స్వామి అర్చక స్వాములు నక్షత్ర హారతులను సమర్పించారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## బోయిన్ పల్లి పాఠశాలలో ఈగల్ టీం దాడులు మత్తు పదార్థాల యంత్రాల స్వాధీనం




**సికింద్రాబాద్ కంటోన్మెంట్ సెప్టెంబర్ 13 మన వార్త :**బోయిన్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మూతపడిన మేధా పాఠశాలలో ఈగల్ టీం అధికారులు అక్రమ కార్యకలాపాలను బహిర్గతం చేశారు. పక్క సమాచారం ఆధారంగా శనివారం నిర్వహించిన దాడుల్లో, మత్తు పదార్థాల తయారీకి ఉపయోగించే ఆల్ఫాజోలం యంత్రాలను స్వాధీనం చేసుకున్నారు.పాత పాఠశాల భవనంలో అక్రమ తయారీ కొంతకాలంగా మూతపడిన పాత పాఠశాల భవనాన్ని ఉపయోగిస్తూ,అక్కడే అక్రమంగా మత్తు పదార్థాలను తయారు చేస్తున్నట్లు ఈగల్ టీం గుర్తించింది. అధికారులు అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. విచారణ కొనసాగుతోంది సమాచారం మేరకు ఈ గ్యాంగ్ పెద్ద ఎత్తున మత్తు పదార్థాలను తయారు చేసి సరఫరా చేస్తుందనే అనుమానంతో పోలీసులు దర్యాప్తును విస్తరించారు. యంత్రాల మూలం, ముడి సరుకుల వనరులు, పంపిణీ నెట్‌వర్క్‌పై లోతుగా విచారణ జరుగుతోంది.ప్రజల్లో కలకలం మూసివేసిన పాఠశాలలో ఇలాంటి కార్యకలాపాలు జరుగుతున్నాయనే విషయం బయటపడటంతో ప్రాంతంలో కలకలం రేగింది. స్థానికులు పాఠశాల భవనాలను వినియోగించడంలో నిర్లక్ష్యం వహిస్తే, అవి అక్రమ కార్యకలాపాలకు వేదిక అవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## తమ్ముడి అదృశ్యం పై అన్న పిర్యాదు



**జహీరాబాద్, సెప్టెంబర్ 13 (మన వార్త):** తన తమ్ముడు అయిన మహమ్మద్ అర్బాస్ అహ్మద్ (17) తండ్రి ఇస్మాయిల్ కనిపించడం లేదని మహమ్మద్ ముబీన్ పిర్యాదు చేసినట్లు జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం మోమిన్ మహల్లా లో నివాసం ఉండే తన ఇంటి నుండి ఈ నెల 12 శుక్రవారం ఉదయం 7: 30 గంటల సమయంలో తన తమ్ముడు అర్బాస్ అహ్మద్ మార్కెట్ కు వెళుతున్నానని చెప్పి వెళ్ళాడు. ఇంత వరకు ఇంటికి రాలేదని, బంధువులు వద్ద, తెలిసిన వారి వద్ద అడిగిన ఆచూకీ తెలియ లేదన్నారు. ఇట్టి పిర్యాదు పై మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## సింథటిక్ వాకర్ ట్రాక్ కోసం నిధులు మంజూరు చేయండి



**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్ సౌకర్యార్థం సింథటిక్ వాకర్ ట్రాక్ కోసం నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న శనివారం ఎమ్మెల్సీ , టీపీసీసీ ఉపాధ్యక్షులు బాల్మూరి వెంకట్ ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.కళాశాల మైదానంలో ప్రతిరోజూ ఉదయం సాయంకాలం పట్టణంలోని 30 వార్డుల ప్రజలు,యువత,చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు,ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు,వ్యాపారస్తులు వాకింగ్ కోసం వస్తారని,పోలీస్,మిలటరీ ఉద్యోగాలకు పోటీపడే యువత ఈ మైదానంలోనే ప్రాక్టీస్ చేస్తారని వాకర్స్ నడవడానికి,యువత సదన చేయడానికి మైదానం అనుకూలంగా లేనందున ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.నడవడానికి అనుకూలంగా వుండటానికి సింథటిక్ వాకర్ ట్రాక్ కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కల్వకుర్తి సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి.**

కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలంలోని చంద్రధన గ్రామానికి చెందిన ఆవుల మల్లయ్య 3 రోజుల క్రితం మృతి చెందారు.తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి సహాయము అందజేశారు.ఇట్టి విషయాన్ని చంద్రదన గ్రామ స్థానిక బిఆర్ఎస్ నాయకులు గ్రామ మాజీ ఉపసర్పంచ్ సొల్లు సుధాకర్ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి తక్షణమే 3000/- రూపాయలు తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ సొల్లు సుధాకర్,మాజీ సర్పంచ్ గంజి శ్రీనివాసులు, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మొక్తాల జంగయ్య గౌడ్,యాదవ సంఘం అధ్యక్షులు నిదురం చెన్నయ్య,మాజీ అధ్యక్షులు నిదురం యాదయ్య,కటికల శేఖర్ యాదవ్,మల్లేష్ యాదవ్,వనం నరసింహ,నిదురం యాదయ్య,అజయ్,ఆవుల బాలకిష్టయ్య,నరేందర్,తిరుపతయ్య వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ కి రావాల్సిన బకాయిలు చెల్లించాలి..



**–కళాశాల బంద్ కి మద్దతు తెలిపిన యాజమాన్యాలు...**

**జమ్మికుంట, సెప్టెంబర్13( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంటలోని న్యూ మిలీనియం స్కూలు లో ఉమ్మడి కరీంనగర్, వరంగల్ జిల్లాల బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల యాజమాన్యాల సమావేశం నిర్వహించారు. కొన్ని సంవత్సరాలుగా ఈ స్కూళ్లకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు పెండింగ్ లో ఉన్న అంశంపై సమావేశం ఏర్పాటు చేశారు. ఇంటర్మీడియట్, డిగ్రీ కళాశాలల యాజమాన్యాల వలె స్కూళ్లు సహాయ నిరాకరణ బాటలో పయనించాలని నిర్ణయించారు. సుమారు యాభై స్కూళ్ల యాజమాన్యాల పాల్గొన్న ఈ సమావేశంలో అతిథిగా పాల్గొన్న యాదగిరి శేఖర్ రావు హాజరై రెండు రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని పేర్కొన్నారు. పాఠశాల దసరా సెలవుల తర్వాత పునః ప్రారంభం కష్టతరం అవుతుందని అన్నారు. బాస్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్తుకు నీలు నీడలు కమ్ముకున్నాయని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిన అధికారులు, మంత్రులు ప్రజా ప్రతినిధులు వెళ్లి పాఠశాలలకు రావాల్సిన బకాయిలు చెల్లించే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు.. పాఠశాలలు తిరిగి పునః ప్రారంభం చేయలేని పరిస్థితి ఉందని ఈ నెల 18 తేదీ లోపు బకాయిలు చెల్లించని పక్షంలో తదుపరి కార్యాచరణను విడుదల చేస్తామని అన్నారు.వృత్తి విద్యా కళాశాలలు, జూనియర్ డిగ్రీ కళాశాలలు వారి కార్యాచరణకు మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రవేట్ స్కూళ్ల యాజమాన్యాల సంఘం పూర్వ అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కోరం సంజీవ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతి రెడ్డి , జమ్మికుంట పట్టణ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి సంపత్ రావు, లక్ష్మారెడ్డి, శ్రీనివార్ రెడ్డి కరీంనగర్, వరంగల్ జిల్లాల స్కూళ్ళ యాజమాన్యాలు పాల్గొన్నారు.

## పంట కాపాడుకోవడం కోసం కష్టాలు



**–యూరియా కోసం రైతులు ఇబ్బందులు...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** యూరియా కోసం బారులు తీరిన రైతులు.సరిపడ యూరియా దొరకక రైతులు అష్టకష్టాలు పడుతున్నారు. పొలంకాడ వుండాల్సిన రైతులు యూరియా కోసం పడిగాపులు పడుతున్నారు. పట్టణంలోని మన గ్రోమోర్ వద్ద యూరియా కోసం రైతులు వేకువజాము నుండే క్యూ కట్టారు.ఒకరికి ఒక బస్థా యూరియా ఇవ్వడంతో సరిపడక పంట పొలాలు ఎందుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సరిపడా యూరియా అందక పంటల ఎదుగుదల లేదని, రెక్కల కష్టం వృథా అవుతుందని ఆందోళన చెందుతున్నారు. టోకెన్ల ప్రకారం యూరియా పంపిణీ చేస్తున్నారు. అది కూడా వేకువ జాము నుంచే వరుసలో నిలబడాలి తమ నంబర్ వచ్చేసరికి యూరియా బస్తా దొరుకుతుందో లేదోనని గుబులు పడుతున్నారు.దేశానికే వెన్నెముక లాంటి రైతు అష్టకష్టాలు పడుతున్నారని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు సరిపడా యూరియా పంపిణీ చేసి రైతులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఉప్పల్ మోటార్ డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ





**–అధ్యక్ష కార్యదర్శులుగా నాగరాజు గౌడ్, కొండకింది సురేందర్ రెడ్డి...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 13, మనవార్త.**

ఉప్పల్ లైట్ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్ ఆధ్వర్యంలో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజుగౌడ్, కొండకింది సురేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రహదారుల ప్రమాద నివారణలో డ్రైవింగ్ స్కూల్ యజమానుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. రాష్ట్రంలో సగటున 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని దానికి కారణం మానవ తప్పిదమేమని, ఆల్కహాల్ సేవించడం నిద్రలేమి సరైన రోడ్డు భద్రతా నియమాలు లోపించడం వల్ల 80% అవగాహన లోపం వల్లే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రోడ్డు జాతీయ భద్రత, జీరో యాక్సిడెంట్ పాలసీ, యాక్సిడెంట్ లేని రాష్ట్రంగా ప్రతి డ్రైవింగ్ స్కూల్ యజమానులు చొరవ తీసుకోవాలని వాహన చోదకులు హెల్మెట్ సీట్ బెల్ట్ సేఫ్టీ ప్రికాషన్స్ తీసుకోవాలని డ్రైవింగ్ స్కూల్ యాజమానులకు తగు సూచనలు తెలియజేశారు. గౌరవ అధ్యక్షులుగా రాజి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, దండి శేఖర్, నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులుగా కప్పల రాజు గౌడ్, సాయి సంయుక్త కార్యదర్శిగా కడారి సంతోష్, ట్రెజరర్ ఉపేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా నీలం శ్రీకాంత్, షబ్బీర్, ముంజల సంతోష్, ముంజల హరీష్, రాఘవేంద్ర, రాజు యాదవ్, రమణారెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి అధ్యక్ష కార్యదర్శులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గజ్వేల్ పట్టణంలో నిన్న జరిగిన జీఎస్టీ అవగాహన సదస్సులో ఎటువంటి ప్రోటోకాల్ తప్పిదం లేదు



**–బిజెపి ఎదుగుదలను ఆపాలని చూస్తున్న కొంతమంది దుర్మార్గులకు ఖబర్దార్ హెచ్చరిస్తున్నాం...**

**–పంజాల అశోక్ గౌడ్, గజ్వేల్ మండలం బిజెపి అధ్యక్షుడులి...**

**గజ్వేల్ సెప్టెంబర్ 13 మన వార్త ప్రతినిధి**

ఈ సందర్భంగా గజ్వేల్ మండల బిజెపి అధ్యక్షుడు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ ఏదైతే నిన్న గజ్వేల్ పట్టణంలో అయ్యప్ప టెంపుల్ ఫంక్షన్ హాల్ లో జరిగిన జీఎస్టీ వర్తక వాణిజ్య వ్యాపారస్తుల సమావేశంలో ప్రోటోకాల్ తప్పిదం జరిగిందని దుష్ప్రచారం చేస్తున్న వివిధ పార్టీ నాయకుల తీరును ఖండిస్తున్నాం.. నిన్న జరిగిన సమావేశంలో మున్సిపాలిటీలో జరిగినందున మున్సిపాలిటీ అధ్యక్షుడు వరకు ప్రోటోకాల్ ఉంటుంది కానీ బిఅర్ఎస్ కోవర్ట్ కాశమైన నవీన్ అలియాస్ ఢిల్లీ అనే వ్యక్తి మద్యం సేవించి ఫంక్షన్ హాల్ దగ్గరికి వచ్చి అలజడి సృష్టించి అక్కడ ఏర్పాటు చేసిన గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ ఫ్లెక్సీలను చించడం మేము తీవ్రంగా ఖండిస్తున్నాం భారతీయ జనతా పార్టీలో ఒక క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు ఉంటారు కానీ ఇలాంటి ఆకతాయి వ్యక్తులు బిజెపి పేరు చెప్పుకొని గజ్వేల్ లో పబ్బం గడుపుకుంటున్న వారిపై తప్పకుండా చర్యలు ఉంటాయని తెలియజేస్తున్నాం మేము గత కొన్ని సంవత్సరాలుగా భారతీయ జనతా పార్టీ సైనికులుగా గజ్వేల్ లో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాల కోసం అహర్నిశలు శ్రమిస్తూ గజ్వేల్లో పార్టీని ఈ స్థాయికి తీసుకువచ్చిన మమ్ములను బద్నాం చేస్తూ పార్టీ స్థాయిని దిగజార్చాలని చూస్తున్న కొంతమందికి ఖబర్దార్ హెచ్చరిస్తున్నాం గజ్వేల్ లో బిజెపి ఎదుగుదలను ఎవరు ఆపలేరు అని తెలియజేస్తున్నాం.

# నిందితులను పట్టించిన రీల్స్..!

మొదటి పేజీ తరువాత...





ట్విస్ట్ ఏంటంటే వాళ్లు గురి పెట్టింది కేజీ బంగారం ఎత్తుకెళ్లాలని.. కానీ వన్ గ్రామ్ రోల్డ్ గోల్డ్‌ను చూసి అదే అసలు బంగారం అనకుని ఇంత అఘాయిత్యానికి తెగించినట్టు దర్యాప్తులో వెల్లడైంది. రేణు అగర్వాల్‌ను హత్య చేశాక.. నెత్తురంటిన బట్టఅలను అక్కడే వదిలేశారు. నింపాదిగా స్నానం చేసి.. దోచుకున్న సొత్తును బ్యాంగ్‌లో సర్దుకుని.. ముచ్చుటు పెట్టుకున్నారు. హత్య చేశామనే భయం కానీ.. దొరికిపోతామనే టెన్షన్ కానీ ఏమాత్రం లేదు. బిందాస్‌గా ఓనర్ స్కూటీపైనే ఉడాయించారు. అప్పటికే రంగంలోకి దిగిన పోలీసులు.. నిందితులు హర్ష, రోషన్‌ల కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేశారు. స్కూటీ రైల్వేస్టేషన్ దగ్గర కనిపించడంతో నిందితులు.. ట్రైన్‌లో పారిపోయి ఉంటారని అనే కోణంలో ఎంక్వయిరీ చేపట్టారు. కానీ సినీ ఫక్కీలో ఖాకీలకే మస్కా కొట్టే స్కెచ్చేశారు ఈ కేటుగాళు.. క్యాబ్ ఎంగేజ్ చేసుకుని జార్ఖండ్‌కు చెక్కేశారు. టెక్నో పోలీసింగ్‌తో పాటు క్యాబ్ డ్రైవర్, ఓనర్ ఇచ్చిన ఇన్ఫోతో డామిట్‌గాళ్ల కథ అడ్డం తిరిగింది.నిందితులు చేసిన రీల్సే.. వాళ్ల భరతం పట్టించాయి. ఆ రీల్స్‌ను చూసిన క్యాబ్ డ్రైవర్ అతని ఓనర్‌కు సమాచారం ఇవ్వడం.. అతను పోలీసులకు ఇన్‌ఫర్మ్ చేయడంతో కేటుగాళ్లను క్యాచ్ చేయడం ఈజీ అయిందని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మహంతి తెలిపారు. అసలు వీళ్లకు దోపిడీ ఐడియా ఎలా వచ్చింది? హత్యకు ముందు గంజాయి తీసుకున్నారా? పార్టీ చేసుకుని దోపిడీకి, హత్యకు స్కెచ్చేశారా? పనిలో చేరిన పది రోజుల్లోనే హర్ష ఇంత దారుణానికి పాల్పడిన హర్షకు మరెవరైనా సాయం చేశారా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అలా సేఫ్‌గా రాంచీకి చేరుకున్నారు కేటుగాళ్లు. దోచుకెళ్లిన నగల్లో రోల్డ్ గోల్డ్ ఎక్కువ అని తేలినా.. అసలు గోల్డ్ 7 తులాల్లో కొంత అమ్మేశారు. తమను ఎవరూ పట్టుకోలేరని కాలర్ ఎగరేశారు. కానీ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో నిందితులను అరెస్ట్ చేశారు పోలీసులు. కూపీలాగితే డ్రగ్ లింక్ కూడా బయటపడింది. గంజాయి మత్తులో హర్ష.. నేరాలకు అలవాటు పడిన రోషన్..ఇద్దరు కలిసి నీడనిచ్చిన ఓనర్‌ను దారుణంగా చంపేశారు. హౌస్ కీపర్స్‌గా జాయినై.. ఇలాంటి నేరాలకు పాల్పడ్డం ఇటీవల పరిపాటిగా మారింది. ఆ మధ్య కాచిగూడలో నేపాల్ కపుల్.. వృద్ధ దంపతులు మత్తు మందు ఇచ్చి ఇల్లు దోచుకెళ్లారు. హౌస్ కీపర్స్‌ను పనిలో పెట్టుకునే ముందు దగ్గర్లోని పోలీస్ స్టేషన్‌లో వారి సమాచారం ఇవ్వాలని సూచించారు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ మహంతి.

# యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతి



– అక్టోబర్ 1 నుంచి కొత్త పద్ధతిలో పంపిణీ చేసేందకు ఏర్పాట్లు చేస్తున్న అధికారులు

యూరియా సరఫరాకు వెబ్‌సైట్ పద్ధతిని తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా నాగర్‌కర్నూల్ జిల్లాలో అమలు చేయనున్నారు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా రైతులకు సంబంధించిన సమాచారాన్ని అప్‌లోడ్ చేస్తున్నారు. డీలర్లు ఈ వెబ్‌సైట్ ఆధారంగానే యూరియాను పంపిణీ చేయాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అధికారులు ఈ నిర్ణయాన్ని కీలక తీసుకున్నారు. కొన్నిచోట్ల అవసరం లేకున్నా వ్యాపారులు ఎరువుల్ని నిల్వ చేస్తుండటాన్ని అధికారులు గుర్తించారు. వెబ్‌సైట్ విధానం ద్వారా అవసరమైన మేర యూరియా సరఫరా జరిగేలా చర్యలు చేపట్టనున్నారు. జిల్లాలో రైతు ఎక్కడ యూరియా తీసుకున్నా, ఎన్ని బస్తాలు తీసుకున్నా ఈవెబ్‌సైట్ ద్వారా తెలుస్తుందని అధికారులు వివరించారు. నాగర్ కర్నూల్ జిల్లాలో వ్యవసాయ శాఖ వద్ద 3.13 లక్షల మంది రైతులకు సంబంధించి పూర్తి సమాచారం ఉంది. అక్టోబరు 1వ తేదీ నుంచి ఈ పద్ధతి ద్వారా యూరియా ఇవ్వడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. యూరియా డిస్ట్రిబ్యూషన్ ఇన్ నాగర్‌కర్నూల్ అనే పేరుతో ఉన్న వెబ్‌సైట్‌కు సంబంధించి డీలర్లు, ఏవోలు, ఏఈవో తదితర అధికారులకు లాగిన్లు ఇస్తారు. రైతు పేరు, పట్టాదారు పాసుబుక్, మండలం, గ్రామం, రైతు సెల్‌ఫోన్ నంబరు, ఎన్ని ఎకరాలు తదితరాల సమాచారం వ్యవసాయ శాఖ ఉంది. ఈ సమాచారమంతా ఈ వెబ్‌సైట్‌లో ఉంచుతారు. మొక్కజొన్న పంటకు ఎకరాకు నాలుగు బస్తాలు, వరికి ఎకరాకు 2 బస్తాలు, మిగిలిన వాటికి ఎకరాకు ఒక్క బస్తా ప్రకారం అందులో నమోదు చేసి ఉంచుతారు. ఒకరైతుకు ఉన్న భూమి ఆధారంగా ఎన్ని బస్తాలకు అర్హుడు అనేది ఎంటర్ చేస్తారు. దీంతో ఏ రైతు ఎన్ని బస్తాలు తీసుకెళ్లారనే వివరాలు డిస్‌ప్లే అవుతాయి. రైతులు ఏ పంటలు వేశారనే వివరాలను ఏఈవోలు నమోదు చేస్తారు. దీనివల్ల ఇష్టానుసారంగా యూరియా బస్తాలు తీసుకెళ్లే అవకాశం ఉండదు. యాసంగిలో నాలుగు లక్షల ఎకరాలు సాగు చేయవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. దానికి తగ్గట్టుగా యూరియాను కట్టుదిట్టంగా సరఫరా చేయాలనే లక్ష్యంతో ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. దీనివల్ల యూరియా సంచిలు పక్కదారి పట్టే అవకాశం ఉండదు.

# ఢిల్లీ హైకోర్టుకు బాంబు బెదిరింపులు

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు తీవ్ర కలకలం సృష్టించాయి. ఈమధ్య కాలంలోనే నగరంలోని అనేక పాఠశాలలకు వరుసగా బాంబు బెదిరింపులు వచ్చిన ఉదంతం మరువకముందే.. తాజాగా ఢిల్లీ హైకోర్టుకు కూడా ఇదే తరహా బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనతో పోలీసులు, భద్రతా బలగాలు ఒక్కసారిగా అప్రమత్తం అయ్యాయి. కోర్టు ప్రాంగణంలో భయానక వాతావరణం నెలకొంది. ఢిల్లీ పోలీసు వర్గాల నుంచి అందిన సమాచారం ప్రకారం.. శుక్రవారం రోజు ఉదయం ఢిల్లీ హైకోర్టుకు ఒక ఈ–మెయిల్ వచ్చింది. ఆ మెయిల్‌లో "మేము కోర్టు ప్రాంగణంలో మూడు బాంబులు అమర్చాం. మరికాసేపట్లో అవి పేలతాయి" అని బెదిరించారు. అయితే ఏయే ప్రదేశాల్లో పేలుడు పదార్థాలు పెట్టారనేది మాత్రం ఆ మెయిల్‌లో తెలియజేయలేదు. ఈ బెదిరింపు మెయిల్‌తో అప్రమత్తమైన అధికారులు వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో పోలీసు, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందు జాగ్రత్త చర్యగా.. కోర్టులో ఉన్న న్యాయమూర్తులు, న్యాయవాదులు, సిబ్బంది, సందర్శకులను తక్షణమే భవనం నుంచి బయటకు పంపించారు. ప్రాంగణమంతా ఒక్కసారిగా ఖాళీ అయ్యింది. నిమిషాల వ్యవధిలోనే కోర్టు బయట భారీ ఎత్తున భద్రతా సిబ్బంది మోహరించారు. కోర్టు ప్రాంగణంలోకి ఎవరినీ అనుమతించలేదు. మరోవైపు బాంబ్ డిటెక్షన్ అండ్ డిస్పోజల్ స్క్వాడ్ బృందాలు కలిసి కోర్టు భవనం లోపల, బయట క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టాయి. సుమారు గంట చేసిన ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు గానీ, అనుమానాస్పద వస్తువులు గానీ లభించలేదు. దీంతో అది తప్పుడు బెదిరింపు అని తేలింది. అయినప్పటికీ.. భద్రతా పరమైన ప్రమాణాల దృష్ట్యా పోలీసులు పూర్తి స్థాయిలో తనిఖీలు కొనసాగించారు.


# భారత్‌పై సుంకాలు విధించడం సాధారణ విషయం కాదు

మొదటి పేజీ తరువాత...



ఆ కారణంగానే వాషింగ్టన్ భారీ సుంకాలు విధించిందని వివరించారు. ఇది కేవలం ఆర్థిక నిర్ణయం కాదని, వ్యూహాత్మకంగా తీసుకున్న చర్య అని అన్నారు. భారత్‌తో సంబంధాలు దెబ్బతినే అవకాశం ఉన్నా, ఈ నిర్ణయాన్ని వెనక్కి తిప్పలేదని ట్రంప్ స్పష్టం చేశారు. రష్యా మిత్రుడైన భారత్‌పై చర్యలు తీసుకోవడం ద్వారా మాస్కోకే గట్టి సందేశం వెళ్లిందని తెలిపారు. అమెరికా జాతీయ ప్రయోజనాల కోసం తాను ఎప్పుడూ వెనుకాడనని మరోసారి నొక్కిచెప్పారు. ఇంటర్వ్యూలో ట్రంప్ గతంలో తీసుకున్న చర్యలను గుర్తు చేశారు. అధ్యక్షుడిగా రెండోసారి పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఏడు యుద్ధాలను ఆపగలిగానని అన్నారు. అందులో భారత్–పాకిస్తాన్ యుద్ధం కూడా ఉందని చెప్పారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగిన సమయంలో తన జోక్యం వల్ల పెద్ద సమస్య తప్పిందని గుర్తు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలు భారత్‌లో ఆర్థిక, రాజకీయ చర్చలకు దారితీశాయి. భారత్–అమెరికా సంబంధాలు ఎల్లప్పుడూ వ్యూహాత్మక భాగస్వామ్యంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ సుంకాల నిర్ణయం రెండు దేశాల మధ్య ఉద్రిక్తతను పెంచిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత అమెరికా ఆంక్షలు విధించినా, భారత్ చమురు దిగుమతులు కొనసాగించడం వాషింగ్టన్ అసహనానికి కారణమని చెబుతున్నారు. భారత్ ఎదుర్కొనే ఆర్థిక ప్రభావం కూడా చర్చనీయాంశమైంది. 50 శాతం సుంకం అనేది దిగుమతులపై భారీ భారం అవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల దేశీయ మార్కెట్‌లో ధరలు పెరిగే అవకాశముందని చెబుతున్నారు. అయితే భారత్‌కు రష్యా చమురు తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# రాత్రిపూట ఈ సంకేతాలు కనిపిస్తే.. లివర్‌లో ఫ్యాట్ పెరుగుతున్నట్లు అర్థం



మీరు రాత్రిపూట సరిగ్గా నిద్రపోలేకపోతున్నారా? లేదా కడుపులో అసౌకర్యంగా ఉందా? చాలామంది ఈ సమస్యలను అలసట వల్ల వస్తున్నాయని అనుకుంటారు. కానీ, కొన్నిసార్లు ఈ చిన్న సంకేతాలు మీ లివర్ ఆరోగ్యం గురించి హెచ్చరిస్తాయి. ఫ్యాటీ లివర్ సమస్యను ముందుగానే గుర్తించడం చాలా అవసరం. మనిషి శరీరంలో లివర్ ఒక ముఖ్యమైన భాగం. ఇది శరీరాన్ని శుద్ధి చేయడంలో, శక్తిని నిల్వ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కానీ, ఇటీవల కాలంలో మారుతున్న జీవనశైలి వల్ల ఫ్యాటీ లివర్ సమస్య సాధారణమైపోయింది. ఇది ఒక తీవ్రమైన సమస్య. దీనిని నిర్లక్ష్యం చేస్తే లివర్ ఫెయిల్యూర్ కూడా కావచ్చని నిపుణులు చెబుతున్నారు. అందుకే, ఈ సమస్యను సమయానికి గుర్తించడం చాలా ముఖ్యం. ఎపిగాస్ట్రిక్ నొప్పి: ఫ్యాటీ లివర్ ఉన్నవారికి రాత్రిపూట కడుపులో అసౌకర్యం, నొప్పి ఉండవచ్చు. కడుపు పైభాగంలో, కుడివైపు నొప్పి ఉంటే అది ఫ్యాటీ లివర్ సంకేతం కావచ్చు. దీనివల్ల రాత్రిపూట సరిగ్గా నిద్ర పట్టకపోవచ్చు. రాత్రిపూట మీ కడుపు నిండుగా లేదా ఒత్తిడిగా అనిపిస్తే దాన్ని తేలికగా తీసుకోకండి. రాత్రి ఆకలి తగ్గడం: గత కొన్ని రోజులుగా మీ ఆకలిలో మార్పు వస్తే దాన్ని తేలికగా తీసుకోకండి. ముఖ్యంగా రాత్రి భోజనం సమయంలో ఆకలి లేకపోవడం ఫ్యాటీ లివర్ సంకేతం కావచ్చు. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారికి తరచుగా ఆకలి తగ్గుతుంది. దీనివల్ల బరువు తగ్గడం, పోషకాహార సమస్యలు రావచ్చు. నిద్రలో సమస్యలు: మీకు కొంతకాలంగా నిద్ర పట్టకపోతే దాన్ని నిర్లక్ష్యం చేయకండి. నిద్రలేమి సమస్య తరచుగా ఫ్యాటీ లివర్‌తో ముడిపడి ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు తరచుగా నిద్రలేమితో బాధపడతారు.

# పచ్చి మిర్చి తింటే ఇన్ని లాభాలా..?



పచ్చి మిరపకాయలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి.. బరువు తగ్గడం నుండి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వరకు పచ్చి మిరపకాయలు చాలా ఉపయోగకరంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పచ్చి మిరపకాయలు ప్రపంచంలో ఎక్కువగా ఉపయోగించే సుగంధ ద్రవ్యాలలో ఒకటి. పచ్చి మిరపకాయలు ఆహారాన్ని కారంగా, రుచికరంగా చేస్తాయి. ఇది మాత్రమే కాదు, ఈ మిరపకాయలను రోజూ తినడం వల్ల మన ఆరోగ్యానికి కూడా చాలా ప్రయోజనాలు ఉన్నాయి. పచ్చి మిరపకాయలలో విటమిన్–సి, ఎ, ఐరన్ ఉంటాయి. మిరపకాయలో శరీరానికి అవసరమైన భాస్వరం, రాగి వంటి అంశాలు కూడా ఉంటాయి. పచ్చి మిరపకాయలలో క్యాప్సైసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది. క్యాప్సైసిన్ మూలకం మిరపకాయలకు కారంగా కూడా ఉంటుంది. దీనితో పాటు, పచ్చి మిరపకాయలు తినడం జీర్ణక్రియ, కంటి చూపు, రోగనిరోధక శక్తికి ఉపయోగపడుతుంది. పచ్చిమిర్చి చర్మానికి చాలా ప్రయోజనకరంగా పనిచేస్తుంది. మొటిమలు, మచ్చలను తగ్గిస్తుంది. కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచి చర్మాన్ని తాజాగా, కాంతివంతంగా ఉంచుతుంది. ఇందులో యాంటీ–ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఫ్రీ రాడికల్ సెల్ డ్యామేజ్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా, ఇది అకాల వృద్ధాప్య లక్షణాలను తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలను త్వరగా బర్న్ చేయడంలో సహాయపడుతుంది. కేలరీలను బర్న్ చేయడం బరువు తగ్గించడంలో చాలా సహాయపడుతుంది. పచ్చిమిర్చి కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది గుండె జబ్బులను నివారిస్తుంది . ఇది గుండె, ధమనులను ఆక్సీకరణ నష్టం నుండి రక్షిస్తుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. పచ్చిమిర్చి జీర్ణక్రియను వేగవంతం చేస్తుంది. దీన్ని తినడం వల్ల గ్యాస్ట్రిక్ రసాలు త్వరగా విడుదలవుతాయి. ఇది ఆహారం త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. పోషకాలను సులభంగా గ్రహించడంలో కూడా సహాయపడుతుంది. పచ్చిమిర్చి తినడం వల్ల ముక్కు మూసుకుపోవడం తగ్గుతుంది. జలుబు లేదా అలెర్జీ వల్ల ముక్కు మూసుకుపోవడం వల్ల పచ్చిమిర్చి చాలా సహాయపడుతుంది.

# మద్యం తాగేవారిని దోమలు ఎక్కువగా కుడతాయట !




దోమల వల్ల అందరూ ఇబ్బంది పడుతుంటారు. కానీ, కొంతమందిని ఈ దోమలు ఎక్కువగా కుడుతుంటాయి. ఇలా ఎందుకు జరుగుతుందో మీరు ఎప్పుడైనా ఆలోచించారా..? దీని గురించి ఒక ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. శాస్త్రవేత్తలు ఇటీవల ఒక అధ్యయనాన్ని నిర్వహించారు. అందులో చాలా ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ పరిశోధన దోమ కాటుకు, బీర్ వినియోగానికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని వెల్లడించింది. ఇది చాలా మందిని ఆశ్చర్యపరిచింది. దోమలు కొంతమంది వ్యక్తులను ఎందుకు ఎక్కువగా కుడుతుంటాయి. వాళ్ల రక్తం అంటే వాటికి ఎందుకంత ఇష్టమో అర్థం చేసుకోవడానికి శాస్త్రవేత్తలు సంవత్సరాలుగా ప్రయత్నిస్తున్నారు. దీనిని మరింత అన్వేషించడానికి, ఈ బృందం నెదర్లాండ్స్‌లోని ఒక ప్రధాన సంగీత ఉత్సవం అయిన లోలాండ్స్‌లో వేలాది దోమలు, 500 మంది మనుషులతో ఒక ప్రయోగాన్ని నిర్వహించింది. పరిశోధకులు ఉత్సవ స్థలంలో ఒక తాత్కాలిక ప్రయోగశాలను ఏర్పాటు చేశారు. అక్కడ స్వచ్ఛంద సేవకులు వారి ఆహారం, పరిశుభ్రత, ప్రవర్తన గురించి ప్రశ్నలకు సమాధానం ఇవ్వమని అడిగారు. అప్పుడు పాల్గొనేవారిని దోమలు ఉన్న ప్రత్యేక పెట్టెలో చేతులు పెట్టమని కోరారు.. ఆ పెట్టెలో చిన్న రంధ్రాలు ఉన్నాయి. కీటకాలు వాస్తవానికి కుట్టకుండానే మనిషి వాసనను పసిగట్టడానికి వీలు కల్పిస్తాయి. కెమెరాలను ఉపయోగించి ప్రతి చేతిపై ఎన్ని దోమలు వాలాయి, అవి ఎంతసేపు ఉండిపోయాయో బృందం రికార్డ్ చేసింది. ఫలితాలు ఆశ్చర్యకరంగా ఉన్నాయి. బీరు తాగిన వ్యక్తులు దోమలకు 1.35 రెట్లు ఎక్కువ ఆకర్షణీయంగా ఉన్నట్లు కనుగొనబడింది. మునుపటి రాత్రి ఎవరితోనైనా మంచం పంచుకున్న, తక్కువ లేదా సన్‌స్క్రీన్ ఉపయోగించని లేదా క్రమం తప్పకుండా స్నానం చేయని వ్యక్తుల పట్ల దోమలు ఎక్కువగా ఆకర్షితులవుతాయని కూడా అధ్యయనం చూపించింది. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం, దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు, కానీ బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా నృత్యం చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హెూల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మానవ సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే మరియు వారి శరీర దుర్వాసన మారితే, వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షించవచ్చు. పరిశోధకుల అభిప్రాయం ప్రకారం.. దోమలు నేరుగా ఆల్కహాల్ వైపు ఆకర్షించబడవు. కానీ, బీరు తాగడం వల్ల శరీర దుర్వాసనలో వచ్చే మార్పుల ద్వారా ఆకర్షించబడతాయి. బీరు తాగేవారు తరచుగా భిన్నంగా ప్రవర్తిస్తారని, ఎక్కువగా డ్యాన్స్ చేస్తారని, ఎక్కువగా చెమటలు పడతారని, ఇది వారి శరీర సువాసనను మారుస్తుందని ఫెలిక్స్ హెూల్ వివరించారు. ఈ వాసన మార్పు దోమలకు చాలా ఆకర్షణీయంగా కనిపిస్తుంది. ఇంకా విశేషమేమిటంటే, దోమలు 350 అడుగుల (100 మీటర్లకు పైగా) దూరం నుండి కూడా మనిషి సువాసనను గుర్తించగలవని అధ్యయనం కనుగొంది. కాబట్టి, ఎవరైనా మద్యం సేవించి ఉంటే, వారి శరీర దుర్వాసన మారితే వారు చాలా దూరం నుండి దోమలను ఆకర్షిస్తారని పరిశోధకులు వివరించారు.

# సూర్య సినిమాకు రిలీజ్ కష్టాలు



వరస డిజాస్టర్లతో సతమతమవుతున్న సూర్యకు కంగువ, రెట్రో ఇచ్చిన షాకులు మామూలువి కాదు. కమర్షియల్ గా ప్రూవ్ చేసుకున్న ఇద్దరు పెద్ద డైరెక్టర్లతో చేతులు కలిపితే వాళ్లేమో జీవితంలో మర్చిపోలేని ఫ్లాపులు కానుకగా ఇచ్చారు. దెబ్బకు సూర్య మార్కెట్ రిస్కుతో పడిందనే కామెంట్స్ ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఆర్జె బాలాజీ దర్శకత్వంలో తను నటించిన కొత్త సినిమా కరుప్పు షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ చివరి దశలో ఉంది. ఫాంటసీ టచ్ ఉన్న మాస్ సబ్జెక్టుగా అభిమానుల్లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే రిలీజ్ డేట్ విషయంలో టీమ్ ఇప్పటిదాకా ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం విచిత్రం. తొలుత 2026 సంక్రాంతి అనుకున్నారు. కానీ జనవరి 9 జన నాయగన్, జనవరి 14 పరాశక్తి వస్తున్నాయి. వీటి మీదున్న హైప్ తో పోలిస్తే కరుప్పు దరిదాపుల్లో కూడా లేదు. పైగా తెలుగు వెర్షన్ కు పోటీగా రాజా సాబ్, మన శంకరవరప్రసాద్ గారు, అనగనగా ఒక రాజు, రవితేజ 76 అఫీషియల్ గా రేస్ లో ఉన్నాయి. వీటితో పోటీ పడితే కరుప్పు కారు కింద అప్పడంలా నలిగిపోవడం ఖాయం. అందుకే అంత రిస్క్ ఎందుకులే అని భావించి ఏప్రిల్ 14 వైపు చూస్తున్నారని చెన్నై టాక్. అంటే ఇప్పటి నుంచి ఆరు నెలల పైనే సమయం ఉంటుంది. ఇంకో ట్విస్ట్ ఏంటంటే కోరుకున్న రేట్ కి కరుప్పు ఓటిటి డీల్ జరగలేదట. ఇంకో వైపు మన టాలీవుడ్ డైరెక్టర్ వెంకీ అట్లూరితో సూర్య చేస్తున్న సినిమా శరవేగంగా పరుగులు పెడుతోంది. నిజానికి దీన్ని సమ్మర్ లో రిలీజ్ చేయాలని సితార సంస్థ ప్లాన్ చేస్తోంది. ఇప్పుడు కరుప్పు కనక ఏప్రిల్ కోరుకుంటే అప్పుడు వెంకీ మూవీని దసరా లేదా దీపావళికి వాయిదా వేయాల్సి ఉంటుంది.

# పాక్ మ్యాచ్‌పై క్లారిటీ ఇచ్చిన బీసీసీఐ



పహల్గాం ఉగ్రదాడి తర్వాత తొలిసారి ఆసియాకప్ 2025లో భాగంగా భారత్ పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. అయితే ఉగ్రవాదులను తయారు చేసే పాకిస్థాన్‌తో వ్యాపార, క్రీడా సంబంధాలకు ముగింపు పలకాలనే డిమాండ్‌లు భారీగా వినిపిస్తున్నాయి.దీంతో భారత్, పాక్ మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేయాలని సోషల్ మీడియాలో కామెంట్లు వస్తున్నాయి. కాగా వరల్డ్ ఛాంపియన్ షిప్ ఆఫ్ లెజెండ్స్ లీగ్‌లో భాగంగా ఇటీవల ఇండియా ఛాంపియన్స్ జట్టు.. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను బాయ్‌కాట్ చేసింది. లీగ్ దశలో ఓసారి.. సెమీఫైనల్‌లో మరోసారి ఇదే రిపీట్ చేసింది. తాను పాక్‌తో ఎట్టిపరిస్థితుల్లోనూ ఆడబోమని శిఖర్ ధావన్, హర్భజన్ సింగ్ లాంటి మాజీ ప్లేయర్లు తేల్చిచెప్పారు.ఇక ఆసియాకప్ 2025లో పాకిస్థాన్‌తో మ్యాచ్‌ను సైతం బాయ్‌కాట్ చేయాలని చాలా మంది మాజీ క్రికెటర్లు డిమాండ్ చేస్తున్నారు. కానీ బీసీసీఐ మాత్రం భారత ప్రభుత్వ సూచనలు పాటిస్తామని ముందు నుంచీ చెబుతోంది. ఇటీవల కేంద్రం ప్రభుత్వం ఈ విషయంపై స్పందించింది. ద్వైపాక్షిక సిరీస్‌లో ఆడేందుకు అనుమతి లేదని.. కానీ ఐసీసీ ఈవెంట్స్, ఆసియాకప్ లాంటి టోర్నీలో తటస్థ వేదికల్లో పాక్‌తో మ్యాచ్ ఆడితే ఇబ్బంది లేదని చెప్పింది. దీంతో ఆసియాకప్‌లో భారత్-పాక్ మ్యాచ్‌కు మార్గం సుగమం అయింది. మరో రెండు రోజుల్లో దుబాయ్ వేదికగా దాయాదుల పోరు జరగనుంది. ఈ నేపథ్యంలో బాయ్‌కాట్ డిమాండ్‌ల మధ్య భారత క్రికెట్ జట్టు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కొటక్ స్పందించారు. ఆసియాకప్‌లో టీమిండియా.. అన్ని మ్యాచ్‌లు ఆడుతుందని స్పష్టం చేశారు. అది పాకిస్థాన్ అయినా ఇబ్బందేమీ లేదని పేర్కొన్నారు. భారత ఆటగాళ్లు ప్రస్తుతం ఈ మ్యాచ్‌పైనే ఫోకస్ పెట్టారని వ్యాఖ్యానించారు. భారత్, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ఇప్పుడే కాదని.. ఎప్పుడైనా ఉత్కంఠ ఉంటుందని సితాన్షు కొటక్ చెప్పారు. ఈ ప్రకటనతో దాయాదుల మ్యాచ్ కచ్చితంగా జరుగుతుందని టీమిండియా స్పష్టం చేసినట్లయింది. ఆసియాకప్‌లో తమ తొలి మ్యాచ్‌లో భారత్.. యూఏఈని చిత్తు చేసింది. రెండో మ్యాచ్‌లో పాకిస్థాన్‌తో తలపడనుంది. ఆదివారం రాత్రి 8 గంటలకు దుబాయ్ వేదికగా టీమిండియా, పాకిస్థాన్ తలపడనున్నాయి.

# లాంటి వ్యక్తి దొరికితే

## కచ్చితంగా పెళ్లి చేసుకుంటా...



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ తమన్నా భాటియా వరుస చిత్రాల్లో నటిస్తూ ఫుల్ ఫామ్‌లో ఉంది. అలాగే ఐటమ్ సాంగ్స్‌లోనూ స్టార్ హీరోలతో ఆడిపాడి అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. భాషతో సంబంధం లేకుండా బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్ట్స్ అనౌన్స్ చేస్తూ ఫుల్ బిజీ అయిపోయింది. ఇక తమన్నా భాటియా పర్సనల్ లైఫ్ విషయానికొస్తే.. ఈ అమ్మడు గత కొద్ది కాలంగా విజయ్ వర్మ తో డేటింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇటీవల మనస్పర్థలు రావడంతో బ్రేకప్ చెప్పుకున్నట్లు పలు వార్తలు వైరల్ అవుతున్నాయి. కానీ ఈ విషయంపై తమన్నా అధికారికంగా స్పందించకపోవడంతో ఫ్యాన్స్ అయోమయంలో పడిపోయారు. ఇదిలా ఉంటే.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న తమన్నా పెళ్లిపై షాకింగ్ కామెంట్స్ చేసింది. “నేను కచ్చితంగా పెళ్లి చేసుకుంటాను. కానీ ఎవరిని చేసుకుంటాను అనేది ఇంకా డిసైడ్ కాలేదు. నేను పెళ్లి చేసుకుంటే తమన్నా లాంటి భార్య దొరికినందుకు గత జన్మలో ఏదో పుణ్యం చేసి ఉండాలి అని అతను అనుకోవాలి. ఆ విధంగా నేను అతన్ని ప్రేమగా చూసుకుంటా. అతను కూడా నన్ను అలాగే చూసుకుంటాడు అని అనిపించిన వ్యక్తి దొరికితే ఏ మాత్రం లేట్ చేయకుండా పెళ్లి చేసుకుంటా. ఇప్పటికీ అదే ఆలోచనతో ఉన్నా. ఏజ్‌తో సంబంధం లేకుండా నేను పెళ్లి గురించి కొన్ని అంచనాలు పెట్టుకున్నాను” అని చెప్పుకొచ్చింది.

# ఆ వివాదంపై స్పందించిన అనుపర్ణ



బాలీవుడ్ దర్శకురాలు అనుపర్ణ రాయ్ ఇటీవల 82వ వెనిస్ ఫిలిమ్ ఫెస్టివల్ వేడుకల్లో పాల్గొంది. ఇందులో ‘సాంగ్స్ ఆఫ్ ఫర్గాటెన్ ట్రీస్’ పాటకు అవార్డు గెలుచుకుని అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ క్రమంలోనే అనుపర్ణ పలు వివాదాస్పద కామెంట్స్ చేసి వార్తల్లో నిలిచింది. పాలస్తీనాపై సంచలన స్టేట్‌మెంట్ చేసింది. దీంతో గత కొద్ది రోజులపై అనుపర్ణను ట్రోల్ చేస్తున్నారు నెటిజన్లు. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అనుపర్ణ పాలస్తీనా విషయంపై క్లారిటీ ఇచ్చింది. “కొంతమంది నా మాటలు తప్పుగా అర్థం చేసుకుంటున్నారు. నేను పాలస్తీనా గురించి మాట్లాడుతున్నానంటే నేను భారతీయురాలిని కాదని అనుకోకండి. ప్రపంచవ్యాప్తంగా జరుగుతు అన్యాయన్ని ఎత్తి చూపాలన్న ఉద్దేశ్యంతోనే నేను అలా మాట్లాడాను. దేశంలోనో, నేపాల్‌లోనో లేదా మరెక్కడైనా జరుగుతున్న మారణహోమాలపై కూడా నేను స్పందిస్తుంటాను. ఇదే మొదటిసారి కాదు. భారతదేశం సాధించిన విజయాన్ని మీరు సెలబ్రేట్ చేయలేకపోయినా పర్లేదు కానీ చెడుగా రాజకీయం చేయకండి. నేను అసలు రాజకీయవేత్తను కాదు. ఎలాంటి రాజకీయ పార్టీకి నేను ప్రాతినిధ్యం వహించను. అనురాగ్ కశ్యప్ ఇప్పటి వరకు కలిసి అత్యంత మధురమైన వ్యక్తి. నన్ను పాలస్తీనా గురించి మాట్లాడవద్దని సలహా ఇచ్చారు. కానీ నేను పట్టించుకోలేదు. నన్ను వామపక్షవాదిని అని అనురాగ్ ప్రభావంతోనే మాట్లాడుతున్నాని ఆరోపిస్తున్నారు.

# టాలెంట్ ఉంటే సరిపోదు...




అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కొన్నాళ్ల లోనే చాలా ఎత్తుకు ఎదిగిపోయాడు.. యువ క్రికెటర్ శుభ్‌మాన్ గిల్. 2019లో వన్డే జట్టులో, 2020లో టెస్టుల్లో అడుగు పెట్టిన గిల్.. తాజాగా భారత టెస్ట్ జట్టుకు కెప్టెన్ అయిపోయాడు. ఇంగ్లండ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా ముందుకు నడిపించి.. సిరీస్‌ని 2-2గా సమం చేశాడు. అంతేకాక.. తాజాగా ఆసియాకప్ కోసం ప్రకటించిన జట్టులో వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అయితే తనకు ప్రపంచ క్రికెట్‌లో ఇద్దరు మార్గదర్శకులని గిల్ వెల్లడించాడు. తాను క్రికెటర్‌గా మారేందుకు కారణమైన దిగ్గజాల గురించి చెప్పాడు. తన తండ్రికి సచిన్ అంటే ఎంతో ఇష్టమని.. అందుకే తనని కూడా క్రికెటర్ చేశారని అన్నాడు. ఇక కోహ్లీ నిబద్ధత తనకు స్ఫూరి అని పేర్కొన్నాడు. “టాలెంట్, నైపుణం ఉంటే సరిపోదు.. ఆడాలనే తపన, అభిరుచి లేకపోతే.. సక్సెస్ కాలేవు. ఈ విషయంలో విరాట్ కోహ్లీ నా స్ఫూర్తి. ప్రశంసల గురించి పట్టించుకోను. నా బాధ్యతలు ఎలా నెరవేర్చాలో అని ఆలోచిస్తా. సచిన్ అంటే మా నాన్నకు చాలా ఇష్టం. నేను క్రికెటలో రావాడానికి కారణం అదే. సచిన్ 2013లో రిటైర్ అయితే.. నేను 2011-13 మధ్య క్రికెట్ ఆడటం ఎలాగో అర్థం చేసుకున్నా. కేవలం నైపుణ్యమే కాకుండా.. మానసికంగా, వ్యూహాత్మకంగా గేమ్ గురించి ఆలోచించడం మొదలుపెట్టాను. విరాట్‌తో కలిసి ఆడే అవకాశం రావడంతో అతన్ని దగ్గర నుంచి గమనించే అవకాశం కూడా వచ్చింది. నిజంగా అతడి నిబద్ధత చాలా గ్రేట్” అని గిల్ వివరించాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com